95 NEWS
ప్రతిక్షణం ప్రజాక్షేమం కోసం
ఎలక్ట్రానిక్ మీడియా
తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్

95 న్యూస్ పేపర్ e
ఎడిటర్ :ఎస్ కె. సిరాజుల్
సంపుటి 02 సంచిక 151
మంగళవారం ,జూలై 22, 2025 పేజీలు:8 వెల 2రూ.




# ఏటీసీల్లో ఫార్మా,

## లైఫ్‌సైన్సెస్ కోర్సులు నిర్వహించాలి



- పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా కోర్సులు, శిక్షణ ఇవ్వాలి.
- ఏటీసీల అభివృద్ధి పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలి.
- ఏటీసీ పనులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారు.
- ఏటీసీల పూర్తికి అవసరమైతే నైపుణ్యం ఉన్న సంస్థల సహకారం తీసుకోవాలి.

హైదరాబాద్: పరిశ్రమలకు అనుగుణంగా కోర్సులు, శిక్షణ ఇవ్వాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. సచివాలయంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్(ఏటీసీ), తెలంగాణ రైజింగ్-2047పై ఆయన సమీక్ష నిర్వహించారు. ఏటీసీల అభివృద్ధి, పనుల్లో పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా ఏటీసీల అభివృద్ధి పనులు పూర్తవ్వాలన్నారు. ఈ పనులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని చెప్పారు. 3 దశల్లో 111 ఏటీసీలను అభివృద్ధి చేయనున్నట్లు సీఎంకు అధికారులు వివరించారు. ఫేజ్-1లో 25, ఫేజ్-2లో 40, ఫేజ్-3లో 46 ఏటీసీలను అభివృద్ధి చేస్తామన్నారు. ఇప్పటివరకు 49 అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. సీఎం మాట్లాడుతూ.. ఏటీసీల పూర్తికి అవసరమైతే నైపుణ్యం ఉన్న సంస్థల సహకారం తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఏటీసీల్లో ఫార్మా, బయోటెక్నాలజీ, లైఫ్ సైన్సెస్ కోర్సులు నిర్వహించాలన్నారు. జీనోమ్ వ్యాలీలో మోడల్ ఏటీసీని ఏర్పాటు చేయాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. స్థలం కేటాయింపు, అధునాతన సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు ఇవ్వాలన్నారు.

గిగ్ వర్కర్ల కోసం సంక్షేమ నిధి

గిగ్ వర్కర్స్ ప్రతిపాదిత పాలసీని అధికారులు సీఎంకు వివరించారు. సంక్షేమబోర్డు ఏర్పాటుచేసి ప్రభుత్వం ప్రాతినిధ్యం వహించేలా ప్రతిపాదన చేసినట్లు చెప్పారు. గిగ్ కార్మికులకు సంబంధించిన పూర్తి డేటా ఆన్‌లైన్‌లో ఉండాలని సీఎం ఆదేశించారు. గిగ్ వర్కర్ల కోసం సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలన్నారు. వారికి ప్రమాద, వైద్య బీమా సౌకర్యాలు కూడా కల్పించాలని చెప్పారు.

## అన్ని మండల కేంద్రాల్లో రేషన్‌కార్డుల పంపిణీ

ఐఏఎస్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి: జిల్లాల పరిధిలోని ఐఏఎస్ అధికారులు గ్రామాల్లో పర్యటించి పరిస్థితులను తెలుసుకోవాలి.

2లో

## 42 శాతం బీసీ రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్‌లోకి తీసుకురాలేం: రామచంద్రరావు



- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేస్తున్నారని, ఇది సాధ్యం కాదని తెలిసినా బిల్లు తీసుకొచ్చారని విమర్శించారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే ఇలా చేస్తున్నారని అన్నారు.
- అసాధ్యమైన పనిని కేంద్రంపైకి నెట్టివేస్తున్నారని ఆరోపించారు.
- తెలంగాణ ప్రభుత్వానికి న్యాయ సలహాదారులు లేరా అని ప్రశ్నించారు.

2లో

## బిహార్‌లో తుపాకీ కొన్నారు..

### అనిల్ హత్యకు ఆస్తి వివాదాలే కారణం: మెదక్ ఎస్పీ



సంగారెడ్డి: మెదక్ జిల్లాలో సంచలనంగా మారిన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి అనిల్ హత్య కేసును పోలీసులు ఛేదించారు. వరిగుంతం సబ్‌స్టేషన్ వద్ద ఈ నెల 14న అనిల్‌ను కొందరు దుండగులు కాల్చి చంపిన విషయం తెలిసిందే. ఆస్తి వివాదాలే ఈ హత్యకు కారణమని మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు వెల్లడించారు. ఈ కేసులో పూర్తి ఆధారాలున్నాయని, మొత్తం ఏడుగురు నిందితులను గుర్తించినట్లు తెలిపారు. అనిల్‌ని హత్య చేయడానికి ముందు నిందితులు ప్రణాళిక రచించినట్లు చెప్పారు. బిహార్ నుంచి తుపాకీ కొనుగోలు చేసి కాల్చడానికి శిక్షణ కూడా తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించామని, మరో ఇద్దరిని త్వరలో పట్టుకుంటామన్నారు.

## రుణమాఫీ చేసింది 30 పైసలు.. ఎగ్గొట్టింది 70 పైసలు: హరీశ్‌రావు



ప్రజ్ఞాపూర్: భారత రాష్ట్ర సమితి హయాంలో వేసవిలోనూ పంటల సాగుకు తగినంత నీరు ఇచ్చామని మాజీ మంత్రి, ఆ పార్టీ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. గతంలో హల్దీ వాగులో లిఫ్ట్ పెట్టి గద్దర్ వాళ్ల ఊరికి నీళ్లు వచ్చేలా చేశామని చెప్పారు. కేసీఆర్ పాలనను గద్దర్ కూడా మెచ్చుకున్నారని పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్‌లో నిర్వహించిన పార్టీ కార్యకర్తల ముఖ్య సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు.

2లో..

## హెచ్‌సీఏ అక్రమాల్లో కేటీఆర్, కవిత ప్రమేయం.. తక్షణమే విచారించాలి: గురువారెడ్డి



హైదరాబాద్: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అక్రమాల్లో మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత ప్రమేయముందని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టీసీఏ) కార్యదర్శి గురువారెడ్డి ఆరోపించారు. పదేళ్లుగా రాష్ట్రంలోని క్రికెట్ వ్యవస్థను గుప్పిట్లో పెట్టుకున్నారని.. చాలా మందికి క్రికెటర్లకు గుర్తింపు లేకుండా చేశారని విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

2లో..

- పేదలతో పాటు ఆర్థికంగా వెనుకబడిన మధ్యతరగతి వర్గాలకు కూడా ఇందిరమ్మ ప్రభుత్వంలో రేషన్ కార్డుల పంపిణీ జరుగుతోంది.
- రాష్ట్రంలో 1.15 కోట్ల కుటుంబాలకు గాను, 93 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇస్తున్నాం.
- రేషన్ కార్డులతో పాటు సన్న బియ్యం కూడా పంపిణీ చేస్తున్నాం.



## జోడెద్దుల మాదిరిగా సంక్షేమం, అభివృద్ధి పరుగులు: డిప్యూటీ సీఎం భట్టి

మధిర: ఆహార భద్రత విషయంలో దేశానికి తెలంగాణ రోల్ మోడల్‌గా నిలిచిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం మధిర నియోజకవర్గం బోనకల్లులో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అత్యంత పేదలతో పాటు, ఆర్థికంగా వెనుకబడిన మధ్యతరగతి వర్గాలకు కూడా ఇందిరమ్మ ప్రభుత్వంలో రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో 1.15 కోట్ల కుటుంబాలు ఉండగా 93 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా సన్న బియ్యం కూడా పంపిణీ చేస్తున్నామన్నారు.

"కొత్తగా పెళ్లయిన వారు గత పదేళ్లుగా రేషన్‌కార్డులో పేరు నమోదు, కుటుంబసభ్యుల పేర్ల చేర్పులు, మార్పులు కోసం నిరీక్షించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలుపెట్టాం. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నాం. ఈ పథకంతో 51 లక్షల కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయి.

2లో..

# అన్ని మండల కేంద్రాల్లో రేషన్‌కార్డుల పంపిణీ

మొదటిపేజీ తరువాయి

**ఎరువుల లభ్యతపై పారదర్శకత: రాష్ట్రంలో సరిపడినన్ని ఎరువులు ఉన్నందున ఆందోళన అవసరం లేదని, ఎరువుల దుకాణాల్లో ఎంత స్టాక్ ఉందో బయట నోటీస్ బోర్డు పెట్టాలని ఆదేశించారు.**

**రాయితీ ఎరువుల దుర్వినియోగంపై కఠిన చర్యలు: రాయితీ ఎరువులను ఇతర అవసరాలకు వాడితే కఠిన చర్యలు తీసుకోవాలి.**

హైదరాబాద్: జిల్లాల పరిధిలోని ఐఏఎస్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, రోజూ కలెక్టర్లు ఏ పనిచేశారో తనకు తెలియజేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వారి కార్యాచరణ రిపోర్టు రోజూ తనకు పంపించాలన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వర్షాలు, వానాకాలం పంటసాగు, సీజనల్ వ్యాధులు, రేషన్‌కార్డుల పంపిణీ తదితర అంశాలపై చర్చించారు. "రాష్ట్రంలో సరిపడినంత ఎరువులు ఉన్నాయి. ఆందోళన అవసరం లేదు. ఎరువుల దుకాణాల్లో ఎంత స్టాక్ ఉందో బయట నోటీస్ బోర్డు పెట్టాలి. రాయితీ ఎరువులను ఇతర అవసరాలకు వాడితే కఠిన చర్యలు తీసుకోవాలి. కలెక్టర్లు వాటర్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి పెట్టాలి. అత్యవసర పరిస్థితుల్లో కలెక్టర్లు ఖర్చు చేసేందుకు ఒక్కొక్కరికి రూ.కోటి కేటాయించాలి. ఇప్పటి వరకు 7లక్షలకుపైగా కొత్త రేషన్‌కార్డులు ఇచ్చాం. ఈనెల 25 నుంచి వచ్చే నెల 10 వరకు రేషన్‌కార్డుల పంపిణీ చేయాలి. ఈ కార్యక్రమంలో మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు భాగస్వాములు కావాలి. అన్ని మండల కేంద్రాల్లో పంపిణీ జరగాలి. రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ.. ఆందోళన అవసరం లేదు" అని సీఎం అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో వివిధ శాఖల మంత్రులు, ఉన్నతాధికారులు, కలెక్టర్లు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## వక్ర మార్గంలో మన విదేశాంగ విధానం




ఈ మధ్య కాలంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విదేశాంగ విధానం ఎంతగా భ్రష్టు పట్టి పోయిందంటే దానిని వివరించడానికి మాటలు చాలవు. గాజాలో తక్షణమే కాల్పుల విరమణను పాటించాలని ఐరాస సర్వసభ్య సమావేశం జూన్ 13న జరిగినప్పుడు స్పెయిన్ తీర్మానాన్ని ప్రతిపాదించింది. "ఆకలితో ప్రజానీకాన్ని మాడ్చి చంపడం" ఒక యుద్ధరంగ ఎత్తుగడగా ఇజ్రాయిల్ అనుసరిస్తోందంటూ ఆ తీర్మానం ఇజ్రాయిల్‌ను తీవ్రంగా అభిశంసించింది. 193 సభ్య దేశాలకు గాను 149 దేశాలు ఆ తీర్మానానికి అనుకూలంగా ఓటు చేశాయి. 12 దేశాలు వ్యతిరేకించాయి. 19 దేశాలు గైర్హాజరయ్యాయి. భారతదేశం తీర్మానానికి అనుకూలంగా ఓటు చేయకపోగా గైర్హాజరైంది.

ఇంతకన్నా సిగ్గు చేటైన విషయం మరొకటి ఉండదు. అక్కడ గాజాలో 20 లక్షల మంది ప్రజానీకానికి ఆహారం అందకుండా చేసి వారిని సామూహికంగా చావు వైపు నెడుతూ, మరోపక్క వారి మీద దాడులు చేస్తున్న ఇజ్రాయిల్ దారుణాన్ని తక్షణమే అడ్డుకోవలసిన సందర్భం ఇది. తక్షణ కాల్పుల విరమణ అందుకు వెంటనే జరగాలి. అందుకోసం ప్రతిపాదించిన తీర్మానం మీద ఓటు చేయకుండా భారతదేశం గైర్హాజరవడం దారుణం. నిజానికి ఆరు నెలల ముందు భారతదేశం తీసుకున్న వైఖరికి కూడా ఇది భిన్నంగా ఉంది. డిసెంబర్ 2024లో తక్షణమే గాజాలో కాల్పుల విరమణ జరగాలని చేసిన తీర్మానానికి అనుకూలంగా భారతదేశం ఓటు చేసింది. ఇప్పుడు యావత్తు ఆసియా ఖండం లోని దేశాలూ తీర్మానానికి అనుకూలంగా ఓటు చేస్తే కేవలం భారతదేశం, తైమర్-లెస్టె మాత్రమే గైర్హాజరయ్యాయి! జపాన్, దక్షిణ కొరియా వంటి దేశాలు అమెరికాకు గట్టి మిత్రులు. ఆ రెండూ కూడా తీర్మానానికి అనుకూలంగా ఓటు చేశాయి.

నెతన్యాహు పాలస్తీనాను పూర్తిగా భూమండలం మీద లేకుండా తుడిచిపెడతానని చేసిన ప్రకటనకు ట్రంప్ తన సంపూర్ణ మద్దతు ప్రకటించాడు. దీని తర్వాత భారతదేశం మరింతగా ఇజ్రాయిల్ అనుకూల వైఖరిని తీసుకుంది. పాలస్తీనా, ఇజ్రాయిల్ దేశాలు రెండూ ఉనికిలో కొనసాగాలన్న వైఖరిని అమెరికా బలపరచబోదని ట్రంప్ ప్రభుత్వం ప్రకటించింది. ఒక బానిస మాదిరిగా ట్రంప్ నకు విశ్వాసపాత్రంగా వ్యవహరించడం కోసం మోడీ ప్రభుత్వం ఎప్పటి నుంచో భారతదేశం పాలస్తీనా విషయంలో అనుసరిస్తున్న సూత్రబద్ధ వైఖరిని విడనాడి సామ్రాజ్యవాదుల జాతిహనన దురాగతాలకు కొమ్ము కాస్తోంది.

జూన్ 14న షాంఘై కో-ఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సివో) సమావేశం ఇరాన్ పై ఇజ్రాయిల్ సైన్యం చేసిన దాడులను ఖండించింది. ఆ దాడులు ఐరాస నియమావళిని, అంతర్జాతీయ న్యాయ సూత్రాలను ఉల్లంఘించాయని ఆ ప్రకటన పేర్కొంది. వెంటనే భారత ప్రభుత్వం ఆ ప్రకటనతో తనకేమీ సంబంధం లేదని, ఆ ప్రకటనను ఇచ్చే ముందు తమను ఎవరూ సంప్రదించలేదని ప్రకటించింది. నిజానికి ఇరాన్ ఎస్‌సివో లో ఒక సభ్య దేశంగా ఉంది. తమ తోటి సభ్య దేశం మీద దాడి జరిగినప్పుడు స్పందించాలన్న కనీస స్పృహను సైతం భారత ప్రభుత్వం కోల్పోయింది. పైగా ఇరాన్ తో భారతదేశానికి వ్యూహాత్మక భాగస్వామ్యం ఉంది. కాని మన మిత్ర దేశంపై జరిగిన సైనిక దాడిని మోడీ ప్రభుత్వం ఖండించలేదు. అదే జపాన్ వైఖరిని చూడండి. ఎంత తేడా ఉందో! జపాన్ అమెరికాతో క్వాడ్ లో వ్యైహాత్మక సైనిక భాగస్వామి. అమెరికాకు సన్నిహిత మిత్రుడు. కాని ఇరాన్ మీద ఇజ్రాయిల్ దాడి చేసినప్పుడు ఆ దాడిని ఖండించింది. అది ఇరాన్ సార్వభౌమాధికారాన్ని ఉల్లంఘిస్తోందని, అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు అది విరుద్ధం అని ప్రకటించింది.

జూన్ 22న అమెరికా ఇరాన్ లోని మూడు అణు స్థావరాల మీద బాంబుల దాడికి దిగింది. ఈ దాడి అన్ని అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు, సాంప్రదాయాలకు పూర్తి విరుద్ధం. కాని భారతదేశం మాత్రం మౌనంగా ఉండిపోయింది. ఇరాన్ అధ్యక్షుడితో టెలిఫోన్‌లో మాట్లాడుతూ మన ప్రధాని మోడీ తన ఆందోళనను వెలిబుచ్చారు. ఉద్రిక్తతలను తగ్గించాలని కోరారు. అంటే ఎవరైతే దాడులకు బలి అయ్యారో, వారికే తమను తాము రక్షించుకునే ప్రయత్నాలు ఏవీ చేయవద్దని కోరారన్నమాట! రియో డి జెనెరో లో (బ్రెజిల్) మోడీ తన ప్రసంగంలో ఇరాన్ పై ఇజ్రాయిల్ చేసిన దాడి గురించి ఎలాంటి ప్రస్తావనా తేలేదు. కాని ఆ శిఖరాగ్ర సమావేశం చేసిన ప్రకటన మాత్రం ఇజ్రాయిల్ ఇరాన్‌పై చేసిన దాడిని ఖండించింది. అంటే బ్రిక్స్ లోని తక్కిన పది సభ్య దేశాలూ భారతదేశం వైఖరితో ఏకీభవించలేదన్న మాట.

జులై 1న వాషింగ్టన్ లో జరిగిన క్వాడ్ దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం చైనాపై ఎక్కుపెడుతూ అది భద్రతకు ముప్పుగా పరిణమించిందని వ్యాఖ్యానించింది. దాని ఆర్థిక బలాన్ని, మిత్రులను బలహీన పరచాలని తీర్మానించింది. క్వాడ్ తరువాయి సమావేశం ఈ సంవత్సరంలో ఢిల్లీలో జరగబోతోంది. ట్రంప్ ఎలాగైనా ఆ సమావేశానికి హాజరు అయ్యేట్టు చూసేందుకు భారతదేశం నానా తంటాలూ ఇప్పటి నుంచీ పడుతోంది. అంటే మన భారత దేశ విదేశాంగ విధానం మితవాద దిశగా ఎంతగా మొగ్గుతోందో, ట్రంప్ ను సంతృప్తి పరచడానికి మోడీ ప్రభుత్వం ఎంత ఆరాటపడుతోందో, అందుకోసం ఎంత లొంగుబాటుతనాన్ని ప్రదర్శిస్తోందో అర్థం ఔతోంది.

ఇక వాణిజ్య సుంకాల విషయంలో ట్రంప్ చేస్తున్న డిమాండ్ల విషయంలోనూ మోడీ ప్రభుత్వం ఒక గట్టి వైఖరిని అవలంబించలేకపోతోంది. తాను ప్రకటించిన సుంకాల పెంపు అమలు కావడానికి ట్రంప్ 90 రోజుల గడువు ప్రకటించాడు. అది జులై 9తో ముగిసింది. ఆలోపే ఏదో ఒక విధంగా, అమెరికాతో వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోవాలని, అందుకోసం అమెరికా షరతులకు తలవొగ్గడానికైనా సిద్ధపడాలని మోడీ ప్రభుత్వం భావించింది. ఐనప్పటికీ ఇంతవరకూ ఆ ఒప్పందం కుదరనేలేదు. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత భారతదేశ విదేశాంగ విధానం పూర్తిగా వంకరదారి పట్టిందన్నది స్పష్టం అయింది. భారత-పాక్ దేశాలను రెండింటినీ తన చెప్పుచేతల్లో ఉంచుకుని రెండు దేశాల మధ్య సంబంధాల విషయంలో తానే మధ్యవర్తిగా వ్యవహరించాలన్న ట్రంప్ వ్యూహానికి అనుగుణంగా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తోంది.

మన విదేశాంగ విధానం ఇంతగా భ్రష్టు పట్టిపోవడం వెనుక ప్రధాన కారణం మన దేశాన్ని అమెరికాకు జూనియర్ భాగస్వామిగా చేయాలన్న మోడీ ప్రయత్నమే. మన దేశ రక్షణమంత్రి రాజనాథ్ సింగ్ త్వరలో అమెరికన్ విదేశాంగ కార్యదర్శితో భేటీ కానున్నాడు. అప్పుడు మరో పదేళ్ళపాటు అమెరికా-భారత సైనిక సహకార ఒడంబడికను పొడిగించే పత్రం మీద సంతకం పెట్టబోతున్నాడు. గత ఫిబ్రవరిలో మోడీ అమెరికా పర్యటించినప్పుడు భారీ స్థాయిలో అమెరికన్ మిలిటరీ పరికరాలను కొనుగోలు చేయడానికి అంగీకరించి వచ్చాడు. జూన్‌లో ఇక్కడికి వచ్చిన అమెరికన్ వాణిజ్య కార్యదర్శి హొవర్డ్ లుట్నిక్ భారతదేశం ఇంకా రష్యా నుండి మిలిటరీ పరికరాలను కొనుగోలు చేస్తున్నందుకు తీవ్ర అసంతృప్తిని వెలిబుచ్చాడు. ఐతే, మోడీ ప్రభుత్వం ఈ

## జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేశారు.. వీఎస్‌తో కలిసి ఉన్న ఫొటో షేర్ చేసిన ప్రధాని మోదీ




కేరళ మాజీ సీఎం వీఎస్ అచ్యుతానందన్ కాలధర్మంపై ప్రధాని నరేంద్ర మోదీ విచారం వ్యక్తం చేశారు. ఆయన తన జీవితంలో చాలా కాలం ప్రజా సేవకు, కేరళ పురోగతికే అంకితం చేశారన్నారు. తామిద్దరం ముఖ్యమంత్రులుగా ఉన్న సమయంలో జరిగిన సంభాషణలు గుర్తుకొచ్చాయని పేర్కొన్న ప్రధాని.. వీఎస్‌తో కలిసి మాట్లాడుతున్న ఫొటోను 'ఎక్స్'లో షేర్ చేశారు. ఈ విషాద సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

కమ్యూనిస్ట్ ఉద్యమ ప్రస్థానంలో ప్రముఖ నేత అచ్యుతానందన్ మృతి పట్ల సీపీఎం పొలిట్ బ్యూరో తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. వీఎస్ అని అంతా ప్రేమగా పిలుచుకొనే అచ్యుతానందన్ కేరళలో అనేక పోరాటాలకు నాయకత్వం వహించిన సమర్థవంతమైన ప్రజానేత అని కొనియాడింది. 17 ఏళ్ల వయసులోనే కమ్యూనిస్టు పార్టీలో చేరి.. భూస్వాములకు ఎదురొడ్డి పోరాటం చేశారని తెలిపింది. సీఎంగా పనిచేసిన సమయంలో శ్రామిక ప్రజల సంక్షేమం కోసం అనేక పాలనా చర్యలు చేపట్టారని తెలిపింది. కేరళ రాజకీయాలపై వీఎస్ చెరగని ముద్ర వేశారని.. ఆయన మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని నష్టమని పేర్కొంది. ప్రజానేతకు నివాళులర్పిస్తూ ఎర్ర జెండాను అవనతం చేసినట్లు తెలిపింది. వీఎస్ అచ్యుతానందన్ సతీమణి, కుమారుడు, కుమార్తెకు తన ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ప్రకటన విడుదల చేసింది.

### కేరళ మాజీ సీఎం వీఎస్ అచ్యుతానందన్ కన్నుమూత

కేరళ మాజీ సీఎం వీఎస్ అచ్యుతానందన్ మృతి పట్ల ఏపీ సీఎం, తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎనిమిది దశాబ్దాలుగా సాగిన ఆయన సుదీర్ఘ రాజకీయ ప్రయాణం.. ఆదర్శాలు, ప్రజా సేవల పట్ల దృఢమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుందన్నారు. ఆయన ఆత్మకు శాంతిచేకూరాలని ప్రార్థించారు.

### కేరళ పురోగతికి ఎనలేని సేవలు: సీఎం రేవంత్ రెడ్డి

కార్మిక ఉద్యమాల నుంచి ప్రముఖ ప్రజా నేతగా ఎదిగిన అచ్యుతానందన్.. సీఎంగా తన పదవీ కాలంలో కేరళ పురోగతికి ఎనలేని సేవలందించారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

### విప్లవ వారసత్వాన్ని వదిలి వెళ్లారు: సీఎం స్టాలిన్

కేరళ రాజకీయాల్లో తనదైన ముద్రవేసిన విఎస్ అచ్యుతానందన్ తన విప్లవాత్మక వారసత్వాన్ని వదిలి వెళ్లిపోయారని తమిళనాడు సీఎం, డీఎంకే చీఫ్ స్టాలిన్ అన్నారు. ప్రజా నేతగా, జీవితాంతం కమ్యూనిస్టుగా జీవించారని గుర్తు చేసుకున్నారు. నీతిమంతమైన రాజకీయాలను, ప్రజా సేవా స్ఫూర్తికి ఆయన నిదర్శనమని 'ఎక్స్'లో పేర్కొన్నారు. అలాంటి గొప్ప మహనీయుడి మృతికి తన తన ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ బాధాకర సమయంలో వీఎస్ కుటుంబ సభ్యులకు, సీపీఎం శ్రేణులకు, కేరళ ప్రజలకు తన తరఫున, తమిళనాడు ప్రజల తరఫున నివాళులర్పిస్తున్నట్లు తెలిపారు.

## యూనివర్సిటీ క్యాంపస్‌లో బీటెక్ విద్యార్థి ఆత్మహత్య



సంగారెడ్డి: కంకోల్‌లోని వోక్సెన్ యూనివర్సిటీలో విషాదం చోటుచేసుకుంది. క్యాంపస్ గదిలో ఫ్యాన్‌కి ఉరివేసుకుని బీటెక్ రెండో ఏడాది విద్యార్థి రుషికేశ్ (19) ఆత్మహత్య చేసుకున్నాడు. బలవన్మరణానికి ముందు విద్యార్థి సెల్ఫీ వీడియో తీసుకున్నాడు. అతడి మొబైల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రుషికేశ్ స్వస్థలం హైదరాబాద్‌లోని సరూర్‌నగర్. విద్యార్థి మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## జోడెద్దుల మాదిరిగా సంక్షేమం, అభివృద్ధి పరుగులు: డిప్యూటీ సీఎం భట్టి

మొదటిపేజీ తరువాయి

రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.10 లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం 93 లక్షల కుటుంబాలకు అందుబాటులోకి వచ్చింది. రైతుబంధు, రైతు రుణమాఫీ అమలు చేశాం. కేవలం సంక్షేమ కార్యక్రమాలే కాదు.. పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జోడెద్దుల మాదిరిగా పరుగులు పెడుతున్నాయి. రహదారుల అభివృద్ధికి ఆర్ అండ్ బీ శాఖ ద్వారా రూ.20వేల కోట్లతో పనులు చేపట్టాం. విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ అందుబాటులోకి తీసుకువస్తున్నాం"అని డిప్యూటీ సీఎం భట్టి వివరించారు.

## 42 శాతం బీసీ రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్‌లోకి తీసుకురాలేం: రామచంద్రరావు

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: బీసీ రిజర్వేషన్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం, భాజపాపై నిందలు వేస్తే ఊరుకోబోమని ఆ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు రామచంద్రరావు అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేశారని.. సాధ్యం కాదని తెలిసినా బిల్లు తీసుకొచ్చారని విమర్శించారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో రామచంద్రరావు మాట్లాడారు. అసాధ్యమైన పనిని కేంద్రంపైకి నెట్టివేస్తున్నారన్నారు.

"బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధ్యం కాదని తెలిసినా.. ఓటు బ్యాంకు పాలిటిక్స్ కోసం మోసం చేస్తున్నారు. భాజపా, కేంద్ర ప్రభుత్వంపై నిందలు వస్తే ఊరుకోం. మీకు న్యాయ సలహాదారులు లేరా?ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్ తీసివేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి. ముస్లింలకు ఇచ్చినవి రాజకీయ రిజర్వేషన్లు.. అందుకే వ్యతిరేకిస్తున్నాం. 42 శాతం బీసీ రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్‌లోకి తీసుకురాలేం. దానికి సుప్రీంకోర్టు అనుమతించదు. తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని అసెంబ్లీలో ఎందుకు చెప్పలేదు?" అని రామచంద్రరావు ప్రశ్నించారు.

## రుణమాఫీ చేసింది 30 పైసలు.. ఎగ్గొట్టింది 70 పైసలు: హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి

స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి మద్దతుదారులను గెలిపించుకోవాలన్నారు. అన్ని మండలాల్లో విజయకేతనం ఎగురవేయాలన్నారు. కాంగ్రెస్ పాలనలో భూముల ధరలు తగ్గిపోయాయని చెప్పారు. యాసంగికి సంబంధించి సన్న వడ్లకు బోనస్ రాలేదని విమర్శించారు. రుణమాఫీ చేసింది 30 పైసలు, ఎగ్గొట్టింది 70 పైసలు అని ఎద్దేవా చేశారు. తమ పార్టీ నేతలు, కార్యకర్తలపై అక్రమంగా కేసులు పెడుతున్నారని హరీశ్‌రావు దుయ్యబట్టారు.

అంతకుముందు రాష్ట్రంలోని గురుకులాల పరిస్థితిపై హరీశ్‌రావు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ప్రతిపక్షాలపై నోరు పారేసుకునే సీఎం రేవంత్ రెడ్డికి గురుకులాల దీనస్థితి కనబడటం లేదా ప్రశ్నించారు. నారాయణఖేడ్ మోర్గి గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌పై స్పందించిన ఆయన కేసీఆర్ గుర్తులు చెరిపివేయాలని రేవంత్ రెడ్డి గురుకుల వ్యవస్థను చిన్నా భిన్నం చేస్తున్నారని హరీశ్ రావు ఆరోపించారు. గురుకుల విద్యార్థులు ప్రాణాలు కోల్పోయినా పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## హెచ్‌సీఏ అక్రమాల్లో కేటీఆర్, కవిత ప్రమేయం.. తక్షణమే విచారించాలి: గురువారెడ్డి

మొదటిపేజీ తరువాయి



"కేటీఆర్, కవితతో పాటు హెచ్‌సీఏ ఎన్నికల అధికారిగా వ్యవహరించిన సంపత్‌కుమార్‌ను తక్షణమే విచారించాలి. వారి తప్పుడు నిర్ణయాల వల్ల గ్రామీణ క్రికెటర్లకు అన్యాయం జరిగింది. సమ్మర్ క్యాంపులను ఉచితంగా నిర్వహించాలి. కానీ డబ్బులు తీసుకున్నారు. దానికి మా వద్ద ఆధారాలున్నాయి. ఆ డబ్బంతా ఎక్కడికి పోయింది. అవకాశాల కోసం తెలంగాణ క్రికెటర్లు ఎదురుచూస్తున్నారు. హెచ్‌సీఏలో జరిగిన అక్రమాల వివరాలను సీఐడీ, ఈడీకి అందజేస్తాం. హెచ్‌సీఏ కార్యవర్గాన్ని రద్దు చేయాలి.

రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి

హెచ్‌సీఏ ఎన్నికపై రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి. క్రికెట్‌తో సంబంధం లేని జగన్మోహన్‌రావు ఎలా అధ్యక్షుడు అయ్యారు?ఆయన వెనుక కేటీఆర్, కవిత ఉన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఎలా ఓట్లు వేస్తారు?ఐపీఎస్ అధికారి సజ్జనార్ కూడా ఎన్నికల్లో పాల్గొన్నారు. 155 క్రికెట్ అసోసియేషన్లు యాక్టివ్‌లో లేవు. అలాంటి వాటికి ఎన్నికలు ఎలా నిర్వహించారు?వెంటనే ఎన్నికలు రద్దు చేసి క్లబ్బులను ప్రక్షాళన చేయాలి" అని గురువారెడ్డి డిమాండ్ చేశారు.

# బేరి రామచందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా బోనాల మహోత్సవ కార్యక్రమం

**95న్యూస్**
నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు, బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ నల్ల పోచమ్మ బోనాల జాతర ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే వి జగదీశ్వర్ గౌడ్ శేరీ లింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అతిథులుగా తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులైన కాలనీ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో బోనాల పండుగ ఉత్సాహంగా సంతోషంగా జరుపుకున్న కాలనీ ప్రజలు.

నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, సాయిబాబా ఆలయ ప్రధాన అర్చకులు రాఘవేంద్ర శర్మ, అమ్మవారి ఆలయ అర్చకులు సందీప్ తివారి, రాజు శర్మ, ఉపాధ్యక్షులు రాయుడు, కే నరసింహ యాదవ్, రవి నాయక్, కావాటి చంద్రశేఖర్ యాదవ్, ఫోటో స్టూడియో వెంకటేష్ ముదిరాజ్, తెలుగు సుభాష్ ముదిరాజ్, నరేందర్ యాదవ్, సత్తెమ్మ, జయా రెడ్డి, చిట్టెమ్మలాల్ రెడ్డి, రాధా రాణి రెడ్డి, మని మేఘమాల, శారద, ప్రసాద్ యాదవ్, భేరి శ్రీనివాస్ యాదవ్, నరేష్ నాయక్, రవి నాయక్, అన్నదొర, తిరుమలేష్, దయాసాగర్, గణేష్ నాయక్, బాలరాజ్ నాయక్, కార్పెంటర్ ప్రసాద్ చారి, విట్టల్ నాయక్, రాజు నాయక్, డీజే భవన్, రాజు, లవణాచారి, భేరి చంద్రశేఖర్ యాదవ్ బ్యాండ్ మేళం రాజు బృందం, పెద్ద ఎత్తున కాలనీవాసు

లందరూ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ నల్ల పోచెమ్మ తల్లి బోనాల జాతర ఉత్సాహం పండుగ వాతావరణం లో ఘనంగా జరుపుకోవడం కనులవిందయింది. కాలనీ





మొత్తం బోనాల ఊరేగింపులో ఆ అమ్మవార్ల భక్తిలో తరించిపోయింది. కరీంనగర్ కొండా రవి యాదవ్ బృందం ఒగ్గు కళాకారుల పోతురాజుల కోలాహటాలు డప్పు చప్పుళ్ల డీజే ద్వారా కాలనీ నిండుగా అమ్మవార్ల పాటలతో ధూమ్ ధామ్ గా ఉగ్రూతలూగించే డాన్స్ లతో కాలనీవాసులు ఆనందంతో సంతోషంతో కేరింతలు కొడుతూ పండుగ జరుపుకున్నారు.

అమ్మవారికి మేక పోతుల బలీ, కోడిపుంజులతో బలి ప్రసాద రూపంలో తెలంగాణ సాంస్కృతి తరతరాలుగా వస్తున్న అమ్మవార్ల బోనాల పండుగను అంగరంగ వైభవంగా జరుపుకోవడం ఆనంద దాయకం. ఈ కార్యక్రమానికి

లోకల్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే వి జగదీశ్వర్ గౌడ్, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, బిజెపి పార్టీ బంజారా మోర్చా అధ్యక్షులు హనుమంత నాయక్, ప్రజా ప్రతినిధులు హాజరై పూజ చేసి అమ్మవారికి బోనం సమర్పించారు. శేరి లింగంపల్లి

కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ పాల్గొని అమ్మవారికి బోనం సమర్పించి పూజలు చేశారు. హైటెక్ సిటీ మాదాపూర్ కార్పొరేటర్లు పూజిత, జగదీశ్వర్ గౌడ్, దంపతులు అమ్మవారి సేవలో పాల్గొని పూజలు చేసి బోనం సమర్పించారు. ఆహ్వానితులు పెద్దలు మహిళా సంఘాలు యువజన సంఘాలు ముఖ్యంగా శేరీ లింగంపల్లి ప్రాంతం నుండి అనేకమంది అభిమానులు మహిళామణులు పెద్దలు యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పిస్తూ ఘనంగా పూజలు చేయడం గొప్ప విశేషం. బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ ఎన్ ఎన్ రెడ్డి టెక్స్టైల్స్ ప్రోప్రైటర్ కుషన్ రెడ్డి, మౌలానా, వేలు, పాల్గొని పూజలు చేశారు. కాలనీ ఉప అధ్యక్షులు నరసింహయాదవ్, రాయుడు ఆలయ కమిటీ సభ్యులందరూ పాల్గొని కాలనీ బోనాలతో ఊరేగింపుగా వచ్చు పూజలు చేసి బోనాలు సమర్పించి జాతర ఉత్సవ వాతావరణంలో బోనాల పండుగను సంతోషంగా నిర్వహించడం జరిగింది. నేతాజీ నగర్ లో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ నల్ల పోచమ్మ అమ్మవారి బోనాల పండుగ సందర్భంగా సహకరించిన కాలనీ పెద్దలకు మహిళా సోదరులకు యువజన నాయకులకు చందానగర్ పోలీస్ వారికి, జిహెచ్ఎంసి, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ సిబ్బందికి బోనాల పండుగ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసినందుకు అందరికీ ధన్యవాదాలు తెలియజేసిన బేరి రామచందర్ యాదవ్.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరవతో అభివృద్ధికి శ్రీకారం,,,

**- నిత్యం ప్రజల సంక్షేమం కోసం పనిచేసే వ్యక్తి చంద్రబాబు**
**- ఏడాది కాలంలో చేపట్టిన సంక్షేమాన్ని వివరించేందుకే సుపరిపాలనలో తొలి అడుగు**
**- కావలి రూరల్ మండలం చలంచర్లలో ఇంటింటి ప్రచారం**
**- హాజరైన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి**
**- 6 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించిన నేతలు**

**95 న్యూస్ ప్రతినిధి మురళి నెల్లూరు జిల్లా,,,**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి పాలనానుభవంతోనే రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందుతోందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నారని వివరించారు. సోమవారం కావలి నియోజకవర్గంలోని కావలి మండలం, చలంచర్ల పంచాయతీలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డిగారితో కలిసి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా చలంచర్ల పంచాయతీలో రూ.6 కోట్ల నిధులతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ.. కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. వారిని ఆప్యాయంగా పలకరిస్తూ తల్లికి వందనం, పింఛన్లు వంటి పథకాల అమలుపై ప్రజలను అడిగి వారి అభిప్రాయాలు సేకరించారు. సీఎం చంద్రబాబు గారి పాలన బాగుందా అని తెలుసుకున్న ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే కృష్ణారెడ్డి.. వారి సమాధానాలపై హర్షం వ్యక్తం చేశారు. ఇంకా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయని ఆరా తీశారు.





ఇంటింటికి తెలుగుదేశం సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు మాట్లాడుతూ.. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ప్రజలను ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత చంద్రబాబు గారికే దక్కుతుందన్నారు. ఈ ఏడాది కాలంలో 20 సార్లు ఢిల్లీ వచ్చిన సీఎం.. ఒక్క క్షణం కూడా తీరిక లేకుండా పనిచేస్తున్నారని వివరించారు. నిత్యం కేంద్ర మంత్రులను కలుస్తూ.. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులను సాధిస్తుంటారని పేర్కొన్నారు. ఇంతలా కష్టపడి పనిచేసే సీఎం గారి పాలనలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నామని చెప్పారు.

కావలి అభివృద్ధికి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ఎంతో కష్టపడుతున్నారని, ఈ రోజు దాదాపు 6 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. కావలి నియోజకవర్గం తన సొంత ప్రాంతమని, ఈ ప్రాంత అభివృద్ధికి తప్పకుండా కట్టుబడి ఉన్నామన్నారు. బిపిసిఎల్, దగదర్తి ఎయిర్‌పోర్ట్ వంటి ప్రాజెక్టులతో కావలిలో యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని వివరించారు. ఎమ్మెల్యే కృష్ణారెడ్డి గారు.. ప్రజలకు పేరు పెట్టి పిలవడం అమితానందాన్ని ఇస్తోందన్నారు. 2018లో చలంచర్ల గ్రామంలో విపిఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్ పెట్టామని, నాటి నుంచి నేటి వరకు నిరంతరాయంగా పనిచేస్తోందన్నారు. గ్రామంలో ప్రజల ఆప్యాయతానురాగాలు మర్చిపోలేమని అన్నారు. జిల్లావ్యాప్తంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాదాపు 200 వాటర్ ప్లాంట్లను స్థాపించామని పేర్కొన్నారు. కావలి అభివృద్ధి గురించి ఎమ్మెల్యే కృష్ణారెడ్డితో చర్చించానని, కచ్చితంగా నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ఆదర్శప్రాయంగా తీర్చిదిద్దుతామన్నారు.

ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. కావలి నియోజకవర్గంలో చలంచర్ల గ్రామం తనను అక్కున చేర్చుకుందని, అందుకే గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టామన్నారు. ఇంకా అనేక పనులు పూర్తి చేయాల్సి ఉందని చెప్పారు. చలంచర్ల రోడ్డు నిర్మాణం పూర్తయిందని, జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీరు ఇస్తున్నామన్నారు. సిరిపురంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేసి ఈ ప్రాంతంలో లో వోల్టేజ్ సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారితో కలిసి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తామన్నారు. ఎంపీ వేమిరెడ్డి గారికి పబ్లిసిటీ అంటే నచ్చదని, విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేస్తూ అందరిని ఆదుకుంటారన్నారు. 2018లో ఈ గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి తాగునీరు అందించారని గుర్తు చేశారు. కావలి నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు.

కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ల వెంకటరావు, రాం ప్రసాద్, ఛాగంటి వెంకటేశ్వర్లు, గుర్రం సునీల్, బూత్ ఇన్ఛార్జిలు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యనగరంలో జరిగిన బోనాలను దర్శించుకున్న మారుతి కిరణ్ బూనేటి

**95 న్యూస్/ పరిగి**
భాగ్యనగరంలో జరిగిన బోనాల సందర్భంగా లాల్ దర్వాజ సింహవాహిని మహంకాళి దేవాలయం, అక్కన్న మాదన్న దేవాలయం, సిద్ధి వినాయక దేవాలయం, కార్వాన్ దర్బార్ మైసమ్మ ఆలయం, ఆలియాబాద్ నల్లపోచమ్మ దేవాలయం, కుర్మగూడ త్రి ఆలయం, సైదాబాద్ పోచమ్మ ఆలయం, ఆనంద్ నగర్ రాజరాజేశ్వర ఆలయం, ఉప్పుగూడ నల్లపోచమ్మ



ఆలయం, చార్మినార్ భాగ్యలక్ష్మి దేవాలయాలను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ తో కలిసి దర్శించుకున్న బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతి కిరణ్ బూనేటి. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# గృహ నిర్భందం చేసిన అన్న

**బంధాల కంటే ధనమే ముఖ్యం అంటున్న బంధువులు**
**భార్య,భర్తలను విడదిస్తా అంటున్న తాత్కాలిక విద్యుత్ ఉద్యోగి**
**నిరంతరం అంగన్వాడి,తాత్కాలిక విద్యుత్ ఉద్యోగుల పని అదే**
**నన్ను ఏమి చేయలేరు అంటూ జోరుగా ప్రసారాలు**
**నేను చెప్పినట్లు చేయకుంటే చంపేస్తా తా.ఉ**
**కనీస బాధ్యత లేని సోదరుడు, పంతం విడవనంటున్న కుటుంబ సభ్యులు**
**లాయర్ సలహా తీసుకుంటా అభాగ్యుడ్ని చంపేస్తా**
**వీరి ప్రవర్తనకి పెద్దమనుషులైన,పోలీసులైన ఆశ్చర్య పోవాల్సిందే**
**తన భార్యతో సుఖసంతోషం,సోదరి మాత్రం అక్కడ కర్మికారాలు**

**దమ్మపేట జులై 21 (95 న్యూస్)**
ప్రస్తుతం ఉన్న సమాజంలో ఏ కుటుంబ సభ్యులైన సంతోషంగా గడపాలనుకుంటారు, కానీ ఓ గ్రామంలో వింత విచిత్రంగా తోడబుట్టిన సోదరుడే కాల యముడిల మారి, ఉన్నతమైన స్థాయికి తీసుకెళ్లే విద్య బుద్ధులు నేర్పాల్సిన అంగన్వాడి ఉద్యోగి సలహాలతోటి, మాతృమూర్తి అనుచరాలతో డబ్బులు కోసం చరవాణి సైతం మార్చేసి గృహ నిర్భందన చేసిన ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం లో కలకలం రేపుతుంది, ఏలూరు జిల్లా కుక్కునూరు మండలం బంజరగుడెం గ్రామానికి చెందిన వ్యక్తి వేలేరుపాడు లో నివాసం ఉంటు తాత్కాలిక విద్యుత్



ఉద్యోగి విధులు నిర్వహిస్తూ, నేను మూరు?డ్ని నేను చెప్పేదే వేదం, నా మాట వినకుంటే సొంత సోదరినైన చంపేస్తా అనే వికృత చేష్టలు చేస్తూ, సోదరిని ఒక ఉత్త కర్రల ఆడిస్తూ సంసార జీవితానికి దూరం చేస్తూ, తను సోదరి పసిడిని సైతం బ్యాంకు తకట్టుకు పాల్పడి నేటికీ వడ్డీ రుణాలు చెల్లిస్తూ, ఇబ్బందులు పట్టించుకోకుండా వేరుగా తీసుకున్న రుణాన్ని ఎత్తి చూపిస్తూ, నిండు రెండు జీవితాలు కుప్పకులిపోతుంటే, తన ప్రవర్తనని కథనాల రూపంలో వెలికి తీస్తున్నారు అని తన సోదరి మరియు భాగస్వామి ముసుగులో కుక్కునూరు పోలీస్ స్టేషన్ లో తన నిజ స్వరూపాలు ఆపటానికి గురిగింజల మారిన చిచ్చర పిడుగు తెలివి తేటలకు ఎవరైనా శభాష్ అనల్సిందే,

నాకు విద్యుత్ శాఖ లో అధికార ప్రోత్స బలం ఉంది నన్నెవరూ ఏమి చేయలేరు, అంటూ విర్రవీగే ప్రస్తావన సైతం నేను జీవితాలు బలవుతున్న పట్టించుకునే నాధుడు లేకపోవడంతో సమాజం సిగ్గుచేటుతో తలవంచుతుంది,

ఇంత జరుగుతున్న అదే అధికారం ప్రభావం గని స్థానిక పెద్ద మనుషుల మాట తీరు కానీ నిండు జీవితాన్ని నిలబెట్టలేని సంకల్పం రానందుకు యావత్ ప్రజానీకం సిగ్గుపడే ప్రస్తావన తీసుకొస్తుంది,

ఇంతటి అవాంఛనీయ ఘటనలు కు పాల్పడే వారిని ఒక విధి నిర్వహణమైన వ్యవస్థలో కొనసాగిస్తుండటం గమనర్హం నేడు తన సోదరి జీవితాన్ని నాశనం చేయాలి అనుకున్న తరుణం ఉన్న అజ్ఞాని మునుముందు ఉన్నత స్థాయికి వెళితే సమాజం భ్రష్టు పట్టే పరిణామాలు కూడా ఎదురయ్యే పరిస్థితులు సమాజంలో చూడక తప్పదు,

రెండు సంవత్సరాల పాటు సుదీర్ఘకాలంగా వేరు చేసిన ఈ ప్రబోధి ప్రవర్తన తీరుపై అనేక సంఘాలు తప్పు పడుతూనే ఉన్నాయి, కనీస స్పందన లేని ప్రబోది, నేను చెప్పింది వేదం అన్న తరుణంలో సమాజాని సైతం వెక్కిరిస్తున్నాడు, ఇకనైనా మునుముందు ఇతనిపై మార్పు వస్తుందా లేదా అన్న ప్రశ్నలు మాత్రం అర్థం కాని అంతరాయం గానీ మిగిలిపోయాయి,

నిండు జీవితాలు ఒక్కటి చేసి నిలబెట్టే దానికి ఈ ప్రబుద్ధుడికి తగిన గుణపాఠం చెప్పేదానికి సంబంధిత సంఘాలు సైతం స్పందిస్తాయో లేదో వేచి చూడాల్సిన తరుణం ఉంది

తాత్కాలిక విద్యుత్ శాఖ ఉద్యోగి సంప్రదించి,8333944613,8919567773, తగిన గుణపాఠం చెప్పి నిండు జీవితాన్ని ఒక్కటి చేసే దానికి సంబంధిత సంఘాలు సైతం ముందుకొస్తాయా , అజ్ఞాని మాటలకు వత్తాసు పలుకుతాయా అన్న ప్రశ్నలు పలువురు బాధితులు సైతం ఆశ్చర్యం లో ఉంచాయి

## పరిగి నూతన ఎస్సై ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**95 న్యూస్/ పరిగి**
పరిగి నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన మోహన్ కృష్ణ ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పరిగి పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ ,పరిగి టీటీడీ దేవస్థానం సభ్యులు ఎర్రగడ్డ పల్లి గోపాల్,



మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుడుముల యాదయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గనేమోని శ్రీనివాస్ పాల్గొన్నారు. ఎస్సై మాట్లాడుతూ…శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని అన్నారు.పరిగి పట్టణ ప్రజలందరూ మాకు విధుల పట్ల సహకారాలు అందించాలని అన్నారు.

## నూతన ఎస్.ఐ మోహన్ కృష్ణ ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**95 న్యూస్/ పరిగి**
పరిగి నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన మోహన్ కృష్ణ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన పరిగి పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, నస్కల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్. ఎస్సై మాట్లాడుతూ…శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని అన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే అట్టి వ్యక్తులపై



చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.మా విధులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ఇంటింటికి తెలుగుదేశం లక్ష్యం

- పెనుబల్లి గ్రామంలో 29 లక్షలతో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంఖుస్థాపన.
- విభేదాలు వీడి గ్రామాభివృద్ధికి పాటు పడండి.
- మనదంతా ఒకే గ్రూపు.. అదే చంద్రబాబు నాయుడు గ్రూపు.
- గత ప్రభుత్వంలో టిడిపి కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులు త్వరలోనే ఎత్తివేస్తామని మంత్రి లోకేష్ హామి యిచ్చి వున్నారు.
- మంత్రి లోకేష్ ప్రవేశ పెట్టిన ఒన్ క్లాస్ ఒన్ టీచర్ విధానంతో ప్రభుత్వ విద్యా రంగానికి పూర్వ వైభవం.
- కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.





**95 న్యూస్ ప్రతినిధి మురళి నెల్లూరు జిల్లా,,,**

ఓ వైపు అస్తవ్యస్తంగా వున్న రాష్ట ఆర్ధిక పరిస్థితిని సరిదిద్దుకుంటూ.. మరో వైపు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు నిధులు సమకూర్చుకుంటూ సుపరిపాలన అందివ్వడం సిఎం చంద్రబాబు నాయుడు గారికి మాత్రమే సాధ్యమనన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా బుచ్చిరెడ్డి పాళెం మండలంలోని పెనుబల్లి, మినగల్లు విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారికి టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను వివరించేందుకు ఇంటింటికెళ్లిన ఆమెకు మహిళలు మంగళ హారతులు పట్టి అభిమానం చాటు కున్నారు. ప్రతి ఒక్కరితో ఆత్మీయంగా పలకరిస్తూ వారి సమస్యలు ఓపిగ్గా వింటూ ఇల్లిల్లూ తిరిగారు. పరిష్కారానికి అవకాశం వున్న సమస్యలను నాయకులును పురమాయించి అక్కడికక్కడే పరిష్కారం చూపారు. వివిధ సమస్యలకు సంబంధించి ఆమె ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా 29 లక్షలతో పెనుబల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడుతూ ఏ సమస్య వున్నా సంకోచించకుండా తన దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలతో ప్రజల బాగోగులు తెలుసుకోవడం కోసమే సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతున్నానన్నారు. విభేదాలు విస్మరించి ఐకమత్యంగా వుంటూ గ్రామాభివృద్ధికి పాటు పడాలని ఆమె కార్యకర్తలకు హితవు పలికారు. గత ప్రభుత్వంలో టిడిపి కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులు త్వరలోనే ఎత్తివేస్తామని మంత్రి లోకేష్ హామి యిచ్చి వున్నారన్నారు. ఆడపడుచులా ఆదరించి తన విజయానికి కృషి చేసిన నాయకులు మరియు కార్యకర్తలకు ఆమె కృతజ్ఞతలు తెలియచేసారు. పాత, కొత్త నాయకులు పరస్పర సమన్వయంతో భేషజాలు వీడి పని చేయాలని కోరారు. తాను ఎవరి పట్ల వివక్ష పాటించనని మనదంతా చంద్రబాబు నాయుడు గారి గ్రూప్ అన్నారు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు. వర్షాలు పడితే బురద మయంగా మారి విద్యార్థులకు అసౌకర్యంగా మారిన పెనుబల్లి హైస్కూల్ ప్లే గ్రౌండ్ లో గ్రావెల్ తోలిస్తానని హామీ యిచ్చారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ సారధ్యంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ పురోగతి సాధిస్తుందన్నారు. గతంలో నాలుగైదు తరగతులకు ఒకే టీచర్ ఉంటే ఇప్పుడు క్లాస్ కు ఒక టీచర్ నియామకం చేసాక ప్రజలు ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చదించేందుకు ఆసక్తి చూపుతున్నారన్నారు. నాణ్యమైన భోజనం, మరియు విద్యా కిట్లు అందచేసి ప్రభుత్వ పాఠశాలలను ప్రయివేట్ పాఠశాలతో పోటీ పడేలా అభివృద్ధి చేశారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడాన్ని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. వయో వృద్ధుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని 1 వ తేది ఆదివారం వస్తే ఒకరోజు ముందే పెన్షన్ పంపిణి చేస్తున్నామన్నారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలు వుంటే అందరికీ తల్లికి వందనం పధకం అమలు చేశామన్నారు. అన్నదాత సుఖీభవతో పాటు ఆగస్టు 15 నుంచి మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత బస్సు సౌకార్యం కల్పిస్తున్నామన్నారు. త్వరలో పేదలకు ఇళ్ళు, ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామన్నారు. స్థానిక నాయకులు ఇంటింటికి తిరిగి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు ప్రజలకు తెలియచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బత్తల హరికృష్ణ, బిజెపి నాయకులు ఎంపీటీసీ వినయ్ నారాయణ, మహేంద్ర, ఒడ పెంచలయ్య, మినగల్లు సర్పంచ్ పూజిత, స్థానిక నాయకులు రాము, కోటంరెడ్డి శిరీష, RWS అధికారులు టిడిపి బూత్ కమిటి కన్వీనర్లు క్లస్టర్ ఇంచార్జీలు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) గా బి.వెంకన్న బాధ్యతల స్వీకరణ



సింగరేణి కాలరీస్ లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్)గా బి.వెంకన్న సోమవారం బాధ్యతలు స్వీకరించారు. 2010 భారతీయ రైల్వే ట్రాఫిక్ సర్వీస్ (ఐఆర్టీఎస్)కు చెందిన ఆయనను మూడేళ్ల పాటు సింగరేణికి డిప్యూటేషన్పై పంపించే ప్రతిపాదనకు క్యాబినెట్ అపాయింట్మెంట్స్ కమిటీ ఇటీవలే ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో ఆయన సింగరేణి భవన్ లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. ముందుగా సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్.బలరామ్ను కలిశారు. ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ.. సింగరేణి సంస్థలో ప్రతీ ఏటా సుమారు 700 లక్షల బొగ్గు రవాణా జరుగుతూ ఉంటుందని దీనిలో అధిక భాగం రైలు మార్గం ద్వారా పలు రాష్ట్రాల విద్యుత్ కేంద్రాలకు సరఫరా అవుతుందని, ఈ నేపథ్యంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా కంపెనీ లక్ష్యాలను సాధిస్తూ సంస్థ ప్రగతిలో భాగస్వాములు కావాలన్నారు. సింగరేణి సంస్థలో పనిచేయటం ఒక అదృష్టంగా భావిస్తున్నానని, నిర్దిష్ట లక్ష్యాల మేరకు బొగ్గు రవాణా జరపడంలో శక్తి మేర కృషి చేస్తానని బి.వెంకన్న తెలియజేశారు.

–చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్

## ఏఐసీసీ అధ్యక్షులు, రాజ్యసభ ప్రతిపక్ష నాయకులు మల్లికార్జున్ ఖర్గే గారిని ఢిల్లీలో కలిసి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మరియు తెలంగాణ కాంగ్రెస్ నాయకులు..



ప్రజా నేతగా సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న ఖర్గే నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలనిసోమవారం రోజున తనను కలిసి భగవంతుణ్ణి కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన వెంట ఎంపీ సురేష్ షెట్కార్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, హర్కర వేణుగోపాల్, ఉపాధ్యక్షులు బొంతు రాంమోహన్, కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ తదితర నాయకులు

## కులగణన,బీసీ రిజర్వేషన్లపై జులై 24న ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ -

**డా. మల్లు రవి.**

జులై 24న సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఢిల్లీ రానున్నారని చెప్పారు తెలంగాణ కాంగ్రెస్ ఎంపీల కన్వీనర్, నాగర్‌కర్నూల్ ఎంపీ డా. మల్లు రవి. సోమవారం నాడు ఆయన ఢిల్లీ లోని తెలంగాణ భవన్లో మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 24వ తేదీనాడు ఢిల్లీ లో లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గేలతో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలు సమావేశమయ్యి రాష్ట్రంలో చేపట్టిన కులగణన,బీసీ లకు 42% రిజర్వేషన్ అంశాలపై వారికి వివరించి వారి సలహాలను, సూచనలను స్వీకరించనున్నారని తెలిపారు.. అనంతరం సాయంత్రం 5 గంటలకు కులగణన, బీసీ రిజర్వేషన్లపై ఇందిరా భవన్ లో దేశంలోని కాంగ్రెస్ ఎంపీలందరికీ సీఎం రేవంత్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తారని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై పార్లమెంట్ లో చర్చించాలని కోరనున్నారని తెలిపారు.

ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ లో ఆపరేషన్ సిందూర్ పై చర్చ జరపాలని పట్టుబడితే పదే పదే సభను వాయిదా వేస్తున్నారని చెప్పారు. వాస్తవాలు దేశ ప్రజలకు తెలియజేయాలని తాము కోరామన్నారు. దీనిపై ప్రధాని మోదీ ఎందుకు నోరు మెదపరని ప్రశ్నించారు.

సీఎం రేవంత్ పై ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలను అధిష్టానం పరిశీలిస్తోందన్నారు. ఏవైనా అభ్యంతరాలుంటే అధిష్టానం దృష్టికి తీసుకెళ్లాలి కానీ.. బహిరంగ వ్యాఖ్యలు చేయొద్దని సూచించారు.

ఈ మీడియా సమావేశంలో డా. మల్లు రవితో పాటు ఎంపీలు రామసహాయం రఘురామ్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి,గడ్డం వంశీకృష్ణ పాల్గొన్నారు.

# ఆగస్టు 2నలీగల్ సెల్ నేషనల్ కాన్ఫరెన్స్

గాంధీ భవన్ లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ గారి ఆధ్వర్యంలో టి పి సి సి వైస్ ప్రెసిడెంట్ మరియు లీగల్ సెల్ ఇంచార్జి శ్రీమతి కోట నీలిమ గారి అధ్యక్షతన ఆగస్టు 2న దిల్లీలో ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో జరగబోయే లీగల్ సెల్ నేషనల్ కాన్ఫరెన్స్ జరుగుతుంది. ఆ సమావేశంలో రాజ్యాంగం %-% సవాల్ మరియు బీసీ రిజర్వేషన్ బిల్లు అనే అంశంలో దేశవ్యాప్తంగా చర్చ జరగవలసిన అవశ్యత గురించి ప్రిపరేటరీ మీటింగ్ నీలిమ గారి అధ్యక్షన జరిగింది.

అదేవిధంగా మల్లికార్జున ఖర్గే గారి జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ గారి, లీగల్ సెల్ ఇంచార్జి, టి పి సి సి ప్రెసిడెంట్ కోట నీలిమగారు, లీగల్ సెల్ వైస్ చైర్మన్ తిరుపతి వర్మ అక్కల, కమలాకర్, జమీన్, రాజ్ కుమార్, బిక్షపతి గౌడ్, ప్రకాష్, సుధీర్ లు పాల్గొన్నారు.

# ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కి జన్మదిన శుభాకాంక్షలు

**మాజీ ఎంపీ వీ.హనుమంత్ రావు**

రాష్ట్ర ప్రభుత్వం కుల గణన నిర్వహించిందని కొందరు ఇది జరగానే జరగదు అంటున్నారు.బీజేపీ ఎంపీలకు చిత్తశుద్ధి ఉంటే బీసీ రిజర్వేషన్ ఆమోదించాలి.షెడ్యూల్ 9 చట్టసవరణ చేసి.. 50శాతం రిజర్వేషన్ సీలింగ్ ఎత్తివేయాలని చెప్పారు OBC మోదీ ప్రధానిగా ఉండి బీసీ బిల్లుకు ఆమోదిస్తారా లేదా.?బీసీ రిజర్వేషన్ లో బీజేపీ ఎంపీల సంగతి, ప్రధాని మోదీ సంగతి ఏంటి అని ఈ పార్లమెంట్ సమావేశాల్లో చూస్తాం. బీసీ పక్షపాతులు ఎవరు, వ్యతిరేకులు ఎవరు అనేది తెలిపోతుందనిబీజేపీ స్టేట్ ప్రెసిడెంట్ కోసం ఇద్దరు బీసీలు కొట్టుకుంటే.. ఓసీ

## 30వ వార్డు అభివృద్ధి పనులు పర్యవేక్షించిన,కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త లక్కాకుల సతీష్ కుమార్..





**95న్యూస్ /ప్రతినిధి/వనపర్తి జూలై 21:**

వనపర్తి పట్టణ కేంద్రంలో 30వ వార్డులో పలు అభివృద్ధి పనులను వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త లక్కాకుల సతీష్ కుమార్ పర్యవేక్షించారు.వార్డులో డ్రైనేజీలతో పాటు,తెలంగాణ రాష్ట్ర ప్రతిష్ఠాత్మకమైన చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు నేపథ్యంలో భాగంగా లబ్ధి పొందిన జలకంటి సాయిలీల ఇంద్రమ్మ ఇండ్ల బేస్ మెంట్ పనులను వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త లక్కాకుల సతీష్ కుమార్ పర్యవేక్షించారు.

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ,మాజీ కౌన్సిలర్ విభూది నారాయణ,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రవి యాదవ్,వార్డు ఇన్చార్జిలు ఇన్చార్జి గుణగంటి తిరుపతయ్య,వజిమ్,అస్లాం,బషీర్ పాల్గొన్నారు.

## శ్రీ మహంకాళి అమ్మవారి , పలహారం బండి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు





**95న్యూస్ చేగుంట ప్రతినిధి జూలై 21,**

చేగుంట పట్టణ కేంద్రం లో గల శ్రీ మహంకాళి,అమ్మవారి రెండవ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా, డిష్ రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన, పలహార బండి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు, ఎస్సి,,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, మెదక్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి,

తాజా మాజీ జడ్పీటీసీ,సొసైటీల చైర్మన్లు,వైస్ చైర్మన్లు,తాజా మాజీ సర్పంచ్ పోరం అధ్యక్షులు,చేగుంట మండల తాజా మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు,ఉప సర్పంచులు,సొసైటీ డైరెక్టర్లు

వివిధ గ్రామల అధ్యక్షులు, ఉప అధ్యక్షులు, మండల యూత్ అధ్యక్షులు, ఉపాధ్యక్షుల, బూత్ అధ్యక్షులు,వివిధ గ్రామాల యూత్ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆషాఢ మాస బోనాల పండుగ



**సికింద్రాబాద్ రిపోర్టర్ రాజు**

ఆషాఢ మాస బోనాల పండుగ సందర్భంగా రాంనగర్ వై. ఎస్.ఆర్. పార్క్ ఎంతో చరితాత్మక గా నిలిచిన శ్రీ శ్రీ రాజరాజేశ్వరి దేవాలయం ఆలయ అధ్యక్షులు బి. మంగ ఆధ్వర్యంలో బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆషాడ మాస బోనాల పండుగ సందర్భంగా ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించామని ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారికి బోనం సమర్పించి, అమ్మవారిని దర్శించుకున్నారని వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు, ఈ కార్యక్రమానికి ఆలయ సభ్యులు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెరిగిన హమాలి రేట్లు:పల్లా దేవేందర్ రెడ్డి

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దేవరకొండ లోని సిమెంటు దిగుమతి హమాలి రేట్లు పెంచుకోవడం జరిగిందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ,జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి. తెలిపారు. సోమవారం దేవరకొండ లోని ప్రజా భవన్ లో జరిగిన సిమెంట్ షాప్ ల యాజమాన్యం మరియు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగిన చర్చల్లో పరస్పర అంగీకారము మేరకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలిరేట్లూ పెంచుకోవడం జరిగిందని దేవేందర్ రెడ్డి తెలిపారు. రెండు సంవత్సరాలకొకసారి జరిగే అగ్రిమెంట్లో గత లో ఉన్నటువంటి రేట్లపై 16% ఆధనంగా పెంచుకోవడం జరిగినది అన్నారు. ఎగుమతి




దిగుమతి హమాలి రేట్ల తో పాటు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం, సంవత్సరానికి రెండు జతల బట్టలు ఇవ్వాలని తీర్మానించారు. కార్మిక హక్కుల కోసం ఏఐటియుసి అండగా నిలబడి నిరంతరము రాజీలేని సమరశీల పోరాటాలను నిర్వహిస్తుందని అన్నారు. హమాలీ కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించి బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వానికి కోరారు. అసంగటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం లేకపోవడం వల్ల లక్షలాదీ మంది కార్మికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తారు. సమస్యల పరిష్కారం కోసం కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డివిజన్ అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు, కోశాధికారి జే వెంకట్రాములు, మండల కార్యదర్శి ఏ మల్లయ్య, సిమెంట్ షాప్ యజమానులు మారుపాక సురేష్ గౌడ్, కుంచకూరి ఆనంద్, నీల బాలస్వామి, బూరుగు రవి కుమార్, హమాలి యూనియన్ అధ్యక్షులు నీల వెంకటయ్య ,కార్యదర్శి గోదాసి కృష్ణయ్య , దోమల వెంకటయ్య, యాదయ్య,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# Q న్యూస్,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న దాడి పై స్పందించిన శాసనమండలి చైర్మన్: గుత్త సుఖేందర్ రెడ్డి



మాది పెద్దల సభ...! గౌరవ సభ్యులు హుందాగా ప్రవర్తించాల్సిన బాధ్యత అందరిపై ఉంది.కానీ దానికి భిన్నంగా ప్రవర్తించడం మనసుకి బాధను కలిగిస్తుంది.చట్టసభల్లో జరిగితే ఒక విధంగా బయట జరుగుతే ఇంకో విధంగా ఉంటుంది.చట్టపరంగా చర్యలు తీసుకుంటాం.వ్యక్తిగత దూషణలకు, దాడులకు పాల్పడడం మంచి సంస్కృతి కాదు.ఇటువంటి కార్యచరణ పెద్దల సభకు గౌరవం తగ్గించడం వంటిది.ఎవరు కంప్లైంట్ ఇచ్చిన చట్ట పరిధిలో ఉన్న చట్టపరమైన చర్యలు తప్పవు.చట్టసభల్లో జరిగితే ఇమ్మీడియట్ గా రియాక్షన్ ఉండేది.అన్నిటికంటే ప్రధానమైనటువంటిది సభ్యులు గౌరవప్రదంగా నడుచుకోవాల్సిన బాధ్యత ఉన్నది.అన్ని రాజకీయ పార్టీలలో ఇటువంటి చెడ్డ సంస్కృతి ఏర్పడుతుంది.ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకోబడ్డవారు తప్పనిసరిగా విజ్ఞతతో వ్యవహరించాలి

# సంధ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంబించిన ఎమ్మెల్యేలు



భువనగిరి పట్టణ కేంద్రంలో సంధ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మరియు డెంటల్ హాస్పిటల్ ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు,ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంధ్య నర్సింగ్ హోమ్ పేరిట గత 25 సంవత్సరాలుగా జిల్లా ప్రజలకు సేవలు అందిస్తున్న సంధ్య హాస్పిటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.అధునాతన పరికరాలతో అనుభవజ్ఞులైన వైద్య బృందం,నర్సింగ్ బృందంచే వైద్య సేవలు అందిస్తారని అన్నారు.సంధ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో జనరల్ సర్జన్,జనరల్ ఫిజిషియన్, డయాబెటాలజిస్ట్, లాపరోస్కోపిక్ సర్జన్,గైనకాలజిస్ట్,ఆర్తో పెడిక్ సర్జన్,స్కిన్ స్పెషలిస్ట్,కార్డియాలజిస్ట్,ఈ ఎన్ టి సర్జన్,డెంటల్ సర్జన్ ల పర్యవేక్షణలో రోగులకు చికిత్స అందిస్తారని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంధ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ సంధ్యా,డా.ఎం సుధీర్ రెడ్డి,డా.వి.సాయి కిరణ్,హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ కర్తల శ్రీనివాస్,యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# జీవో 49 రద్దు చేయకపోతే ఐక్య పోరాటాలు తప్పవు

ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఏజెన్సీ బంద్ లో భాగంగా మందమర్రి మండలం రామకృష్ణపూర్ లోని సింగరేణి సివిక్,రైల్వే సైడ్ అడ్డా లలో సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం సిఐటియు ఆధ్వర్యంలో నిరసన,జీవో కాఫీల దగ్ధం చెయ్యడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ అధ్యక్షులు గంధం రవి మాట్లాడుతూ బీజేపీ మోడీ ప్రభుత్వం ఆదివాసీ, పేదలను వారి గ్రామల నుండి,భూముల నుండి వెళ్లగొట్టడం కోసం అనేక చట్టాలు తీసుకురావడం జరిగింది.వీటిని రాష్ట్రంలో అమలు జరపడం కోసం బిజెపి మోడీ ప్రభుత్వానికి మద్దతుగా కాంగ్రెస్ ప్రభుత్వం జీవో 49 తీసుకురావడం జరిగింది.ఈ జీవో అమలు జరపడం కోసం దొడ్డి దారిన ప్రయత్నాలు చేస్తున్నది.దీని వలన 339 గ్రామాలు,3లక్షల ఎకరాల భూమిని ఆదివాసీలు,పేదలు కోల్పోవడం జరుగుతుంది.మంచిర్యాల జిల్లాలో



ఇప్పటికే కవ్వల్ టైగర్ జోన్,ప్రాణహిత కృష్ణ జింకల ప్రాంతం,శివ్వారం మొసళ్ళ కేంద్రం పేర్లతో ఆంక్షలు విధించడం జరిగింది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి ఆదివాసీలకు ,పేదలకు వ్యతిరేకంగా,వారి జీవితాలను పూర్తిగా నాశనం చేసేలా ఉన్నాయి.అలాగే కార్మిక వర్గాన్ని కార్పొరేట్లకు, బడాపెట్టుబడిదారులకు బానిసలను చేసే కుట్రలను,బిజెపి మోడీ ప్రభుత్వం,కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు చేస్తున్నాయి.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు



అనుసరిస్తున్న విధానాలతో ఆదివాసీ, గిరిజన,పేదలే కాకుండా కార్మికవర్గం సైతం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది.అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధాలను విరమించుకోకుంటే ఐక్య పోరాటాలను ఉధృతం చెయ్యడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘం సిఐటియు డివిజన్ అధ్యక్షుడు గంధం రవి,మండల నాయకులు పెద్దలచ్చన్న,లక్ష్మి, స్వరూప,రాజేశ్వరి, రాజయ్య,బానయ్య, రవీందర్, వెంకటేషశ్వర్ రావు, నరేష్,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు

హుజురాబాద్ పట్టణంలోని(కె సి క్యాంప్) శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, గాయత్రి బ్రాహ్మణ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వన భోజన కార్యక్రమంలో పాల్గొన్న హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్.. దర్శనానంతరం ప్రణవ్ బాబు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు.



# జాబ్ మేళాకు విశేష స్పందన

- **5,000 మంది యువత హాజరు.. పాల్గొన్న 85 కంపెనీలు**

హుజురాబాద్ నియోజకవర్గంలో నిరుద్యోగ నిర్మూలన ధ్యేయంగా, యువత ఆర్థికంగా ఎదగాలన్న సంకల్పంతో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం జాబ్ మేళా విజయవంతంగా నిర్వహించబడింది. హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంటర్ ఫంక్షన్ హాల్ వేదికగా జరిగిన ఈ జాబ్ మేళాలో 5,000 మంది అభ్యర్థులు హాజరయ్యారు. 85 ప్రైవేట్ కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించటంతో వాతావరణం ఉద్యోగ పండుగలా మారింది. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, "నిరుద్యోగ



యువతకు దారి చూపించడమే నా కర్తవ్యం. యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఉంది. ఎక్కడైనా ఉద్యోగం చేసేందుకు సిద్ధంగా ఉండాలి," అని పిలుపునిచ్చారు. ఆయన స్పష్టం చేసిన విషయం ఏమిటంటే, ఎన్నికల తర్వాత పూర్తిగా అభివృద్ధి, సంక్షేమం కోసమే తన సేవలు అంకితమై ఉన్నాయని తెలిపారు.గ్రామాల నుండి యువత ఉత్సాహంగా తరలివచ్చారు. చాలామంది తాము నివసిస్తున్న గ్రామాల్లోనే ఉద్యోగం కావాలని భావించినా, ఎమ్మెల్యే యువతను హనుమకొండ, కరీంనగర్, హైదరాబాద్ వంటి పట్టణాల్లోనూ అవకాశాలను పట్టుకోవాలంటూ ప్రోత్సహించారు. ఈ అవకాశాన్ని వినియోగించుకున్న యువత కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇదే తరహాలో మరిన్ని అవకాశాలు కల్పించాలని కోరారు. ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, మున్సిపల్ నాయకులు, సర్పంచులు, వర్డ్ సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# శ్రీ ఆంజనేయ దేవాలయం కు ?1,01,116 రూపాయలు అందజేసిన యూ ప్ టి వి అధినేత పాడి ఉదయ్ నందన్ రెడ్డి

వీణవంక మండల కేంద్రంలోని కనపర్తి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం కొరకు ఆలయ కమిటీ సభ్యులు కనపర్తి గ్రామ ప్రజలందరూ కలిసి పాడి ఉదయ్ నందన్ రెడ్డి ని మా గ్రామంలో నూతనంగా ఆంజనేయ స్వామి దేవాలయంను నిర్మిస్తున్నాం కావున దేవాలయ నిర్మాణం కోసం మీవంతు ఆర్థిక సహాయంగా (విరాళంగా) అంద చేయాలని కోరగా తక్షణమే స్పందించిన పాడి ఉదయ్ నందన్ రెడ్డి తన అనుచరులచే దేవాలయ నిర్మాణం కోసం ?1,01,116/- ఒక లక్ష వేయి నూట పదహారు రూపాయల విరాళం ను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కనపర్తి గ్రామ మాజీ సర్పంచ్ పర్లపెల్లి రమేష్ మాట్లాడుతూ మా గ్రామంలో నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి కాకుండా గ్రామానికి గతంలో కరోనా సమయంలో కూడా మా గ్రామంలో ఉన్నటువంటి నిరుపేదలకు నిత్యవసర సరుకులు అందజేసిన విశాల హృదయం కలిగినవారు పాడి ఉదయ్ నందన్ రెడ్డి. మా గ్రామానికి అనేక విధాలుగా ఎన్నోసార్లు ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తున్నారని అని పేర్కొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాడి ఉదయ్ నందన్ రెడ్డి కి మరియు వారి కుటుంబ సభ్యులకు ఆ దేవుని ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..



# బీబీనగర్ మండల కేంద్రంలో జరుగుతున్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయండి

- **పల్లెర్ల అంజయ్య జిల్లా ఉపాధ్యక్షులు**

ఈనెల 23,24 తేదీలలో బీబీనగర్ మండల కేంద్రంలో జరుగుతున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అట్టడు వర్గాల హక్కుల కోసం కూలి పెంచాలని,భూమి పంచాలని,జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని పరిరక్షించాలని నిరంతరం అనేక పోరాటాలు నిర్వహిస్తూ వ్యవసాయ కార్మికులకు,పేదలకు అండగా నిలుస్తుంది వ్యవసాయ కార్మిక సంఘమని అన్నారు.1936 లో ఏర్పడిన వ్యవసాయ కార్మిక సంఘం గ్రామీణ స్థాయిలో పెత్తందార్లు కొనసాగిస్తున్న ఆర్థిక దోపిడీకి,శ్రమ దోపిడీకి,సామాజిక అణిచివేతకు, కుల వివక్షతకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. దేశవ్యాప్తంగా మిగులు భూములను పేదలకు పంచాలని పోరాడి భూమిలేని పేదలకు లక్షలాది ఎకరాల భూమిని పంచిన చరిత్ర వ్యవసాయ కార్మిక సంఘానికి ఉందని అన్నారు.స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ ఇంకా అనేక మందికి



ఇండ్లు,ఇండ్ల స్థలాలు,దున్నుకొని జీవించడానికి సెంట్ భూమి కూడా లేని వారు లక్షలాదిగా ఉన్నారని ఆవేదన వెలిబుచ్చారు.కేంద్రంలోని బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ నిరుద్యోగాన్ని పెంచుతుందని తెలిపారు.ఎన్నో పోరాటాల ఫలితంగా వచ్చిన గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయాలనే కుట్రలో భాగంగా ప్రతి బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ కొత్త కొత్త జీవోలు తెచ్చి ఉపాధికి ఉరి పెడుతుందని విమర్శించారు. మరోవైపు నిత్యవసర వస్తువుల ధరలు పెంచి, ప్రజా పంపిణీ వ్యవస్థనే లేకుండా చేయాలని చూస్తుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలపైన, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న భూ సమస్యలపైన పోరాటాలను రూపొందించడానికి బీబీనగర్ లో నిర్వహిస్తున్న రాష్ట్రకమిటీ సమావేశాల్లో చర్చిస్తారని తెలియజేశారు. ఈ సమావేశాలకు ముఖ్య అతిధులుగా అఖిల భారత వ్యవసాయ కార్మిక జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ ,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములుతో పాటు రాష్ట్ర కమిటీ సభ్యులు కూడా పాల్గొంటున్నారని తెలియజేశారు.

# కాంగ్రెస్ కార్యకర్త పార్థివ దేహానికి నివాళు లర్పించిన తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్



భువనగిరి మున్సిపాలిటీలోని 35 వార్డ్ చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త గోపరాజు నర్సింగరావు అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రోజున మృతి చెందారు.ఈ సంఘటన తెలుసుకున్న తెలుసుకున్న టీపీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్,మాజీ కౌన్సిలర్ తంగళ్ళపల్లి శ్రీవాణి లు నర్సింగరావు పార్థివదేహాన్నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.రవికుమార్ మాట్లాడుతూ ఆయన మృతి తిరనిలోటని,తన జీవితాంతం చివరి శ్వాస వరకు కాంగ్రెస్ పార్టీకి సేవలందించారని,వారు మన మధ్య లేకపోవడం బాధాకరమని,వారు కాంగ్రెస్ పార్టీకి ప్రజలకు అందించిన సేవలు గుర్తుండిపోతాయని అన్నారు.వారి కుటుంబాన్ని సభ్యులను ఓదార్చి ధైర్యాన్ని కల్పించారు.వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు.నివాళులు అర్పించిన వారిలో కాంగ్రెస్ నాయకులు జిన్నా మల్లేష్, శివకుమార్, శ్రీనివాస్, కృష్ణ, నరసింహ, కార్యకర్తలు, నాయకులు నివాళులు అర్పించినారు.

# అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం. కమీషనర్ ఏ శ్రీదేవసేన తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ కళాశాల విద్యా కమీషనర్ ( సీసీఈ) ఏ.శ్రీదేవసేన. మల్టీ జోన్ %×%,జాయింట్ డైరెక్టర్ (జేడీ) ప్రొఫెసర్ డీ.ఎస్.ఆర్. రాజేందర్ సింగ్ లు జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న తెలుగు, పొలిటికల్ సైన్స్,కామర్స్ మరియు కంప్యూటర్ అప్లికేషన్స్ పోస్టుల నియామకం కోసం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య తెలిపారు.సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, సంబంధిత సబ్జెక్టులో పోస్ట్ గ్రాడ్యుయేషన్ (పీ.జీ)తో పాటు యుజిసి నెట్,సెట్,పీహెచ్.డి వంటి అర్హతలు గల అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని, ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ నెల 22వ తేదీ నుంచి 24 వ తేదీ వరకు కళాశాల కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించాలని ఆయన సూచించారు.దరఖాస్తుతో పాటు తమ బయోడేటా మరియు అర్హత, అనుభవం వంటి అన్ని సర్టిఫికెట్ల.జిరాక్స్ కాపీల సెట్.ను విధిగా సమర్పించాలని ఆయన స్పష్టంగా పేర్కొన్నారు.



దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మాత్రం తప్పకుండా ఈ నెల 25 వ తేదీన అనగా శుక్రవారం రోజున అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో నేరుగా కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉదయం 11 గంటల వరకు తప్పకుండా హాజరు కావాలని ఆయన స్పష్టం



చేశారు.దరఖాస్తుదారులు ఆలస్యంగా వస్తే మాత్రం వారి దరఖాస్తులను పరిశీలించడం జరగదని ఆయన స్పష్టం చేశారు. ఇంకా ఇతర వివరాలకు మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కార్యాలయంలో పని వేళల్లో కళాశాల సిబ్బందిని సంప్రదించాలని మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య అభ్యర్థులకు సూచించారు.

# 49 జీవో ఆగుతుంది ఆందోళన వద్దు

- **ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నివసిస్తున్న ఆదివాసి గిరిజన ప్రజల్లో పెద్ద ఎత్తున ఆందోళన కలిగిస్తున్న జీవో 49 ఆగుతుందని జిల్లా ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఎమ్మెల్సీ దండే విఠల్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు విశ్వప్రసాద రావు, ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి జి ఓ 49ని రద్దు చేయాలనీ వినతి పత్రము సమర్పించారు. ఈ సందర్భంగా జీవో విడుదల జిల్లాలో అనంతర పరిస్థితులపై వారు కూలంకషంగా వివరించినట్లు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ 49 జీవో అమలు కాకుండా అన్ని ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. గత నెల ఉట్నూర్ లో ఆదివాసులతో సమావేశామైన జిల్లా ఇంచార్జి



మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదివాసుల మనోగతం, జి ఓ వచ్చిన తర్వాత ఆదివాసుల ఆవేదన, ఆందోళన గురించి ముఖ్యమంత్రి తో వివరిస్తూ, అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ, పంచాయతీ రాజ్ మంత్రి దనసరి సీతక్క తో ప్రత్యేక సమావేశము ఏర్పాటు చేసి 49 జి ఓ గురించి వివరాలు తెలుసుకొని ఆదివాసులకు అన్యాయం చేసే జి ఓ ని నిలిపివేయాలని నిర్ణయించారు.దీనిలో భాగంగా జీవో అమలు నిలిపి వేయడం జరుగుతుందని దీనికి సంబంధించి ముఖ్యమంత్రి కార్యాలయం త్వరలో ఉత్తర్వులు వెలువడతాయని వివరించారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి జీవో పూర్తిగా రద్దయ్యే విధంగా చేస్తామని జిల్లా ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కాంగ్రెస్ పార్టీ ఆదివాసులకు అండగా ఉంటుందన్నారు. ఎమ్మెల్సీ దండే విటల్ మాట్లాడుతూ 2022లో అప్పటి ప్రభుత్వం హయాంలో జీవో రూపొందిందని కేంద్ర ప్రభుత్వ ఒత్తిడితో కాంగ్రెస్ ప్రభుత్వం జీవో జారీ చేసిందన్నారు. కేంద్ర ఒత్తిడితో జారీచేసిన జీవోకు రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పు పట్టడం సరైనది కాదన్నారు. ప్రస్తుతానికి జీవో అమలు ఆగుతుందని, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి జీవో పూర్తిగా రద్దయ్యే విధంగా చూసే బాధ్యత తమదేనన్నారు. బి ఆర్ ఎస్ హయాంలో జీవో రూపొందిందని, బిజెపి ఒత్తిడితో జీవో జారీ అయిందనే విషయాన్ని జిల్లా ప్రజలు గుర్తించాలన్నారు. ఆ రెండు పార్టీలను క్షేత్రస్థాయిలో ప్రశ్నించాలని సూచించారు. అప్పుడే జీవో రద్దు సులభం అవుతుందన్నారు

# దాశరధి శత జయంతి ఉత్సవాలు

దాశరధి శత జయంతి ఉత్సవాలు ప్రభుత్వం విస్మరించడం శోచనీయం అని తెలంగాణ సామాజిక రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి రాంబాబు అన్నారు.తెలంగాణ సాధనలో అందరూ మహానుభావులు తమదైన రీతిలో పోరాటాలు చేశారు. తెలంగాణలో నిజాముల నిరంకుశ పాలనను వ్యతిరేకించిన వారు ఎందరో ఉన్నారు. తెలంగాణ జనుల గుండెల్లో నిలిచిన పోరాట యోధులు చాకలి ఐలమ్మ, షేక్ బందగి, లాంటివారు ఎందరో వ్యతిరేకంగా పోరాడి తమ ప్రాణాలు త్యాగం చేశారు. ఆనాడే తెలంగాణ నా కోటి రతనాల వీణ అంటూ జైలు గోడలపై తమ కవితలను బొగ్గుతో రాసి , తమ రచనల ద్వారా ఉద్యమాలకు ఊపిరి పూసిన మహాకవి దాశరధి కృష్ణమాచార్యులు .వీరు మడి వరంగల్ జిల్లాలోని నూతనంగా ఏర్పడిన మహబూబ్బాద్ జిల్లా చిన్న గూడూరు గ్రామంలో జన్మించారు. నేటికీ దాశరధి కృష్ణమాచార్యులు జన్మించి శతవసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, జిల్లాలోని రాష్ట్రంలోని కవులు రచయితలు సంతోషపడేలా ప్రభుత్వాలు అదేవిధంగా వారి శత జయంతి ఉత్సవాలను నిర్వహించాల్సి ఉండగా, రాష్ట్రంలోనూ జిల్లా యంత్రాంగంలోనూ దాశరధి శతజయంతి ఉత్సవాల పట్ల ఎలాంటి స్పందన లేకపోవడం పట్ల కవులు రచయితలు ఎంతో నిరుత్సాహానికి గురవుతున్నారు. కాగా గత సంవత్సరం శతజయంతి ఉత్సవాలు ఏడాది పొడుగునా నిర్వాహస్తామని మహబూబా బాద్ జిల్లా కేంద్రంలో గత సంవత్సరం ఇదే రోజున శత జయంతి ఉత్సవాలను అట్టహాసంగా ప్రారంభించారు. సమావేశంలో పాల్గొన్న అతిథులు ఎన్నో హామీలు ఇచ్చారు .కానీ ఏడాది పొడుగునా కూడా ఏ ఒక్కనాడు కూడా ఎలాంటి కార్యక్రమం చేపట్టకపోవడం కవుల ఆవేదనకు గురి చేసింది. తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 2017 ప్రపంచ



తెలుగు మహాసభలు నిర్వహించి ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఉన్న తెలుగు కవులను రచయితలను కళాకారులను ప్రత్యేకంగా ఆహ్వానించి గుర్తించింది. కానీ ప్రస్తుత ప్రభుత్వం నవరత్నాల పేరిట ఉన్నత శిఖరాల అధిరోహించిన కవి రత్నాలను సన్మానించడం హర్షించదగిన విషయం అయినప్పటికీ, ప్రముఖ కవి దాశరథి శతజయంతి ఉత్సవాలను నిర్వహించక పోవడం పట్ల జిల్లా వ్యాప్తంగా ఉన్న కవులు సాహిత్య అభిమానులు ఆవేదన చెందుతున్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు మరియు గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

భద్రాచలం నియోజకవర్గ చర్ల మండలం, చిన్న మిడిసిలేరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం మరియు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రారంభించడం జరిగింది. రోడ్డు నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. పల్లెల అభివృద్ధి కోరకు రాష్ట్ర ప్రజా ప్రభుత్వం నిధులు కేటాయించినందుకు నియోజకవర్గ ప్రజల తరుపున ప్రభుత్వానికి అభినందనలు తెలిపిన



ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు . ఈ కార్యక్రమాలలో పాల్గొనటానికి వచ్చిన ఎమ్మెల్యేకి స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున మహిళలు పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా దుమ్ముగూడెం మండలం చిన్న బండి రేవు గ్రామంలో, లక్ష్మీ నగరం



గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్ శంకుస్థాపన కార్యక్రమంలో భూమి పూజ నిర్వహించి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే వెంకట్రావు, ఈ కార్యక్రమంలో అధికారులు, మండలాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళ, యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ పార్లమెంట్ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు



హైదరాబాదులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పలు అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధి పనుల గురించి మాట్లాడారు. కరీంనగర్ లో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వివరించారు. రాబోయే రోజుల్లో కరీంనగర్ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయాలని కోరారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఎంపీటీసీలు, జడ్పీటీసీ స్థానాలు అత్యధికంగా విజయం సాధించేలా చేపట్టిన స్ట్రాటజీ, అదేవిధంగా కరీంనగర్ నగర కార్పొరేషన్ ఎన్నికల్లో అనుసరించాల్సిన పకడ్బందీ ప్రణాళికపై ముఖ్యమంత్రి తో రాజేందర్ రావు మాట్లాడారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ పార్టీ జెండా తప్పకుండా ఎగురవేస్తుందని రాజేందర్ రావు ముఖ్యమంత్రి కి వివరించారు. కరీంనగర్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతంతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని రాజేందర్ రావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం శాయాశక్తుల కృషి చేస్తున్నామని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు ఇప్పటినుంచే ప్రత్యేక దృష్టి సారించామని రాజేందర్ ముఖ్యమంత్రి కి చెప్పుకొచ్చారు..

# వివేకానంద విద్యాలయంలో బోనాల పండుగ సంబరాలు

- **ఆకట్టుకున్న పోతరాజుల విన్యాసాలు,విద్యార్థుల నృత్యాలు**



గంగాధర మండల కేంద్రం లో ఉన్న వివేకానంద విద్యాలయంలో సోమవారం బోనాల విశిష్టతను తెలియజేస్తూ బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు బోనం ఎత్తుకున్నారు. పిల్లలు సంప్రదాయ దుస్తులు ధరించి తమ ఇంటివద్ద నుండి బోనాలు తయారుచేసుకుని వచ్చారు. పాఠశాల విద్యార్థులు పోతరాజు విన్యాసాలు, శివసత్తుల పూనకలు, ఆట పాటలు ,నృత్యాలతో ఆకట్టుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని ప్రశంసించారు మరియు బోనాల పండుగ విశిష్టత గురించి పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ అనంతరెడ్డి గారు ,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ లో నిరుపయోగకంగా డ్రైనేజీలు

- **చినుకు పడితే చిత్తడే....గత పాలకుల నిర్లక్ష్యమేనా?**
- **కమిషన్ గారు జర దేఖో**



వివరాల్లోకి వెళితే.. హుజురాబాద్ లోని వరంగల్ రోడ్ లో వర్షం పడితే డిపో క్రాస్ నుంచి హెచ్ పి పెట్రోల్ పంపు వరకు రోడ్డు జలమయం అవుతుంది.. దీంతో హుజురాబాద్ నుండి హనుమకొండ వెళ్లే దారిలో వాహనదారులకు ట్రాఫిక్ జామై ఇబ్బందికరంగా మారుతుంది. వర్షాలు పడితే రోడ్డుపై నీరు చేరి హనుమకొండ నుండి హుజురాబాద్ వచ్చేవారికి, హుజురాబాద్ నుండి హనుమకొండ దారి వెళ్లేవారికి ఇబ్బందికరంగా మారుతుంది. గత ప్రభుత్వంలో కూడా



డ్రైనేజీ వ్యవస్థ ఇలాగే ఉంటే రోడ్డుకి ఇరువైపులా మురికి కాలువలు నిండి నీరు ఎటు వెళ్లకుండా రోడ్డుపై డ్రైనేజీలోకి వెళ్లకుండా వాహనదారులను ఇబ్బందికరంగా మారింది వర్షాలు వర్షాలు పడి రోడ్డు గుంతలమై రోడ్డు కనబడకుండా గుంతల్లో వాహనదారులు పడి ప్రమాదాలకు గురి అవుతున్నారు ఇప్పటికైనా ఈ సమస్యను పరిష్కరించాలని వాహనదారులు కోరుతున్నారు..

**అదే రోడ్డులో రాజకీయ నాయకులు..**

సోమవారం కురిసిన వర్షానికి వరంగల్ రోడ్డు డిపో క్రాస్ నుండి హెచ్ పి పెట్రోల్ బంక్ వరకు వర్షపు నీరు డ్రైనేజీ లకి వెళ్లకుండా రోడ్డుమీద నే నిండుకుండలా తలపించింది అదే క్రమంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడిన సమయంలో అటువైపు వెళుతున్న హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్, ప్రస్తుత హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ట్రాఫిక్ జామ్ లో ఇరుక్కున్నారు.ఇప్పటికైనా వర్షపు నీరును డ్రైనేజీలోకి వెళ్లేటట్టు చేయాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు..

# శిదిలావస్థకు చేరిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల



సంగారెడ్డి జిల్లా.హత్నూర మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శిథిలావస్థకు చేరింది ఇటు బడికి రావడానికి పిల్లలు పంపడానికి తల్లిదండ్రులు భయపడుతున్నారు కొంచెం వర్షం పడిన క్లాసు రూమ్లలో నీళ్లు చేరడంతో. ఇటు పిల్లలు అటు బ్యాగ్.పుస్తకాలు. తడిసి ముద్ద అవుతున్నాయి పాఠశాల శిథిలావస్థకు చేరడంతో గోడలు కోలుతాయో స్లాబ్ నుంచి పెచ్చులు కింద పడతాయో అని పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు జరగరాని సంఘటన జరిగితే ఎవరు బాధ్యులు అని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తక్షణమే ఉపాధ్యాయులు అధికారులు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు

# 101 యువజన సంఘం నూతన అధ్యక్షునిగా చేరాల కిరణ్ కుమార్

స్థానిక 101 యువజన సంఘం నూతన అధ్యక్షునిగా చేరాల కిరణ్ కుమార్ ఏక గ్రీవంగా ఎంపికయ్యారు. నూతన కమిటీని సోమవారం రోజున నియమించడం జరిగింది.గౌరవ అధ్యక్షునిగా వంగూరి బాలకృష్ణ,ఉపాధ్యక్షునిగా వంగూరి రాము,ప్రధాన కార్యదర్శిగా చేరాల విక్రమ్ కుమార్,కోశాధికారిగా వంగూరి శివశంకర్,సహాయ కార్యదర్శిగా వంగూరి బాల్ రాజ్,క్రీడల కార్యదర్శిగా ధనముని శివ ,సమాచార కార్యదర్శులుగా బాలమైసి నవీన్, చేరాల మహేందర్, సాంస్కృతిక కార్యదర్శిగా వంగూరి అరుణ్ నియమితులయ్యారు. ఇదిలా ఉండగా మరో 15 మంది కార్యవర్గ సభ్యులుగా నియమితులైనారు.



# కామ్రేడ్ అచ్యుతానందన్ మృతికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం తరపున సంతాపాన్ని ప్రకటిస్తున్నాము

కేరళ మాజీ ముఖ్యమంత్రి కామ్రేడ్ విఎస్ అచ్యుతానందన్ మృతికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ తరఫున సంతాపాన్ని ప్రకటిస్తున్నామని జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శి బొల్లు యాదగిరి,కొండమడుగు నర్సింహ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.కామ్రేడ్ అచ్యుతానందన్ కమ్యూనిస్ట్ ఉద్యమంలో అత్యుత్తమ నాయకుడు,అనుభవజ్ఞుడని కేరళతో పాటు వివిధ ప్రాంతాలలో జరిగిన వివిధ పోరాటాలకు నాయకత్వం వహించిన సమర్థుడైన నాయకుడని,తాను పని ప్రారంభించిన ఆస్పిన్వాల్ కంపెనీలో కొబ్బరి కార్మికులను సంఘటితం చేయటం ద్వారా ఆయన తొలిసారిగా ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో పోరాటాలు నడిపి కార్మికులకు అండగా నిలబడ్డారని అన్నారు.భూస్వాములచే దారుణమైన దోపిడీకి



గురవుతున్న కుట్టనాడ్‌లోని వ్యవసాయ కార్మికులతో కలిసి పని వారి హక్కుల కోసం నిలబడ్డారని,ట్రావెన్‌కోర్ దివాన్‌కు వ్యతిరేకంగా పున్నప్రా - వాయలార్ తిరుగుబాటు సమయంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు.కేరళ అసెంబ్లీకి ఏడు పర్యాయాలు ఎన్నికయ్యారని,రెండు పర్యాయాలు ప్రతిపక్ష నాయకుడిగానూ,2006 నుండి 2011 వరకు ముఖ్యమంత్రిగానూ పనిచేశారని,ముఖ్యమంత్రిగా ఆయన పదవీకాలం అంతా శ్రామికుల,పేదల సంక్షేమం కోసమే పని చేసారని అన్నారు.ఆయన జీవితం మొత్తం కార్మికులు,కర్షకులు,వ్యవసాయ కూలీల హక్కుల కోసం,సామాజిక సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించి పోరాడిన గొప్ప యోధుడని,వారి మరణం ప్రజా ఉద్యమాలకు తీరనిలోని వారి మృతికి జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు తమ హృదయపూర్వక

# సింగరేణిలో టెండర్ పొందిన కాంట్రాక్టర్ కాపార్తి వెంకటేష్ ఆగడాలు

- **ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ కష్టాలు**
- **4 నెలల జీతాలు ఆలస్యంగా ఇవ్వడం**
- **కాంట్రాక్టర్ , సూపర్వైజర్ తో డ్యూటీ ఇబ్బందులు**
- **ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ గా కొత్త వాళ్లకు 2 , 3 లక్షల వసూలు?**






పెద్దపల్లి జిల్లాలోని రామగిరి మండలంలో గల ఆర్జీ 3 సింగరేణిలో టెండర్ పొందిన కాంట్రాక్టర్లలో గత 18 సంవత్సరాలుగా ప్రైవేటు సెక్యూరిటీ గార్డ్ గా చేస్తూ ఉపాధిని పొందుతున్నామని ప్రస్తుతం వాళ్లకు అదే జీవనాధారంగా మారిందని 2025 మార్చి నెలలో వచ్చిన టెండర్లలో భాగంగా సెక్యూరిటీ సేవలపై శ్రీ వెంకట సాయి అండ్ కో సెక్యూరిటీ కాంట్రాక్టర్ కాపార్తి వెంకటేష్ ఒక సంవత్సరానికి గాను 2025 మార్చి నెలలో టెండర్ పొందారని టెండర్ నిబంధనల ప్రకారం శ్రీ వెంకట సాయి అండ్ కో సెక్యూరిటీ లో ప్రస్తుతానికి 26 ఉద్యోగులకు 36 మంది ఉన్నారని అప్పుడు ఒక నెలలో 21 మాస్టర్లు వస్తాయని కానీ టెండర్ నిబంధనలకు విరుద్ధంగా ప్రస్తుతానికి మరో ఆరుగురిని కొత్తవారిని ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ గా తీసుకుంటున్నారని తద్వారా సెక్యూరిటీ గార్డ్స్ 15 నుంచి 18 మాస్టర్లు మాత్రమే వస్తాయని తద్వారా వారు ఆర్థికంగా నష్టపోతారని కుటుంబ పోషణ భారంగా మారుతుందని సోమవారం రోజు ఆర్జీ 3 ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ శబిరుద్దీన్ కు వినతి పత్రం ఇచ్చారు. డ్యూటీలో కాంట్రాక్టర్ సూపర్వైజర్ ఇబ్బందులు పెట్టడాన్ని ఏఎస్ఓ కు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ అందరూ తమ సమస్యలను తెలిపారు. ఏఎస్ఓ సానుకూలంగా స్పందిస్తూ డ్యూటీలు సక్రమంగా చేయాలి. జీతాలు ప్రతి నెలలో 7 తేదీ లోపు పడేలా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏఐటియుసి కార్మిక నాయకుడు ముడుత శంకర్ , ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ మాట్లాడుతూ వెంకట సాయి అండ్ కో సెక్యూరిటీ కాంట్రాక్టర్ వెంకటేష్ తన ఆగడాలు అంతా ఇంత కాదు సెక్యూరిటీ గార్డ్స్ ను డ్యూటీలో ఇబ్బందులకు గురిచేస్తున్నారు. టెండర్ నిబంధన ప్రకారం 35% ఉద్యోగులు ఉండగానే పొమ్మని లేక పొగ పెడుతూ ఉద్యోగులను ఇబ్బందుల గురిచేస్తూ ఆర్థికంగా నష్టపోయేలా చేస్తూ ఉద్యోగం వదిలి వెళ్లిపోయేలాగా పరిస్థితులను కల్పిస్తున్నాడు. ఎ కొంచెం అవకాశం దొరికిన ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ పై పెనాల్టీలు వేస్తున్నాడు. టెండర్ నిబంధనను గాలికి వదిలేసి కొత్త వాళ్లను ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ గా తీసుకుంటున్నాడు. ఇతనిపై సింగరేణి ఉన్నతాధికారులకు తెలియజేసిన ఎలాంటి మార్పు కనిపించడం లేదని అధికారులు చెప్పిన కాపర్తి వెంకటేష్ వినడం లేదని అంతేకాకుండా తూముల రాజేష్ ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ గా పనిచేసిన అనుభవం ఉన్న వ్యక్తికి సూపర్వైజర్ గా ఉద్యోగంలో పెట్టుకున్నాడని అసలు సూపర్వైజర్ ఉద్యోగానికి ఎక్స్ సర్వీస్ మెన్ ను ఉద్యోగంలో పెట్టాలని టెండర్ నిబంధనలకు వ్యతిరేకంగా పెట్టారని ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ తమ గోడును జన సముద్రం న్యూస్ పెద్దపల్లి జిల్లా ప్రతినిధిని సంప్రదించారు. వారు జీతాలు ఆలస్యంగా కాంట్రాక్టర్ ఇవ్వడంపై ఫోన్ కాల్ ద్వారా మాట్లాడితే ఆర్జీ 3 జనరల్ మేనేజర్ సుధాకర్ రావు సానుకూలంగా స్పందిస్తూ ప్రతి నెల ఏడవ తేదీ లోపు వచ్చేలాగా చేస్తామని తెలిపారు.

**కాసుల కల్పవృక్షంగా టెండరా?**

**ధనార్జనే ధ్యేయంగా కాంట్రాక్టర్ సూపర్వైజర్?**

శ్రీ వెంకట సాయి అండ్ కో సెక్యూరిటీ లో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ డ్యూటీలలో ఏ చిన్న పొరపాటు జరిగిన ఏ అవకాశం దొరికిన కొత్త వాళ్లను నియమించేలాగా అధికారులతో పావులు కదుపుతూ కొత్త వాళ్ళ దగ్గర నుండి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ కు లక్షల్లో డబ్బులు వసూలు చేస్తున్నాడని ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ ఆరోపణలు చేశారు. ఇకముందు అయినా టెండర్ నిబంధనలు ప్రకారం మ్యాన్ పవర్ ఉంచాలని ప్రతి నెల 7 వ తేదీ లోపు జీతాలు ఇవ్వాలని కొత్త వాళ్లకు అవకాశం ఇవ్వకుండా ఉన్నవారితోనే డ్యూటీలు చేయించాలని మ్యూచువల్ డ్యూటీ లకు అవకాశం ఇవ్వాలని ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకట సాయి అండ్ కో సెక్యూరిటీ లో పనిచేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యు సి నాయకులు ముడుత శంకర్ , గుత్తికొండ రాజేందర్, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ ఎన్. సారయ్య , కె. శ్రీనివాస్,జె.తిరుపతి, పి .శ్రీనివాస్, ఎస్ .రవి, పి సారయ్య, కె. మల్లేశం, ఏం. తిరుపతి, ఆర్.సతీష్, జి.సతీష్, బి.రవి, పి.కుమారస్వామి, కె.కుమార్, టి.రాజేశం, జి.శ్రీనివాస్, పి.శ్యాంసుందర్ ,ఎస్.లక్ష్మణ్, ఎం.స్వరణ్, బి.విజయ్ , డి.కుమార్, కె.అవినాష్ , ఎం.చంద్రమౌ, డి.రాజమౌళి, బి.శ్రీనివాస్, టి.శ్రీనివాస్, టి.శ్రీనివాస్, కె.సాయి వినయ్, ఎన్.సాయి కృష్ణ, ఎం శ్రీనివాస్, బి.స్వర్ణ కుమార్, టి.రమేష్, ఈ.సురేష్, బి.మధుకర్, ఐ.సురేష్, కె.కార్తీక్, జి.సాగర్ పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

చింతపల్లి మండలంలోని బద్దవారిగూడెం గ్రామానికి చెందిన కడారి చంద్రయ్య, వయసు 55 సంవత్సరాలు, వృత్తి వ్యవసాయం మరియు గొర్రెల కాపరిగా జీవిస్తున్నాడు. తనకు స్వంతంగా ఉన్న పొలంలో గొర్రెల మందతో ఉండే ఆయన, నిన్న రాత్రి భోజనం చేసిన అనంతరం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆదివారం ఉదయం 06:00 గంటల సమయంలో మృతుని కుమారుడు కడారి నరేందర్ పొలం వద్దకు వెళ్లి చూడగా కడారి చంద్రయ్య వేప చెట్టుకు తాడుతో ఉరివేసుకొని మృతి చెందాడు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా, సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య కడారి ముత్యాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు, కుర్మపల్లి గ్రామానికి చెందిన వారాల రామచంద్రయ్య, వారాల జగదీష్, కనకటి ఈశ్వరమ్మ, వారాల రేణుక, మరియు వారాల రామేశ్వరమ్మ అనే వ్యక్తులు గత కొంత కాలంగా మృతుడిని మానసికంగా వేధిస్తూ, నేరపూరిత కేసులతో బెదిరిస్తూ జైలుకు పంపిస్తామని పలుమార్లు హెచ్చరిస్తూ వచ్చారని దాంతో మృతుడు జీవితంపై విరక్తి చెంది బతకలేని పరిస్థితికి వచ్చి, మానసిక ఒత్తిడికి లోనై మృతుడు ఆత్మహత్య చేసుకున్నాడని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ



ఫిర్యాదు ఆధారంగా చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించినట్లు చింతపల్లి ఎస్సై ఎం రామ్మూర్తి తెలియజేశారు

# లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కుంభం





బీబీనగర్ మండలంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ మరియు,మండలంలోని వివిధ గ్రామాలకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు,కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్,గోలి పింగల్ రెడ్డి,జిల్లా నాయకులు పొట్టోళ్ళ శ్యామ్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,జాయింట్ కలెక్టర్,ఆర్డీవో, పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,గడ్డం,బాల్ రెడ్డి,మాజీ ఎంపీపీ లక్ష్మయ్య,స్థానిక మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి,పంజాల వెంకటేష్ గౌడ్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంజాల పెంటయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,బండారి ఆగమయ్య గౌడ్,సోమ ముత్యాలు యాదవ్,పంజాల శ్రీనివాస్ గౌడ్,బీబీనగర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ముఖ్య నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,యువజన కాంగ్రెస్ నాయకులు,బీబీనగర్ మండలం లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఈరోజు కోహెడ మార్కెట్ వైస్ చైర్మన్ గారి కూతురి సారీ ఫంక్షన్ లో పాల్గొన్న చిగురు మామిడిమండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి షాబుద్దీన్ మండల ఉపాధ్యక్షులు కాకూర్ నరేందర్ సింగ్ నవాబుపేట గ్రామ శాఖ అధ్యక్షులు ఈనుగాల శ్రీనివాస్ రెడ్డి నవాబుపేట తాజా మాజీ సర్పంచ్ సుద్దాల ప్రవీణ్ మండల కాంగ్రెస్ నాయకులు ఠాగూర్ దిలీప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

# నారాయణరావు పేట గ్రామంలో ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు .



దుమ్ముగూడెం మండలం,నారాయణరావు పేట గ్రామంలో ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు , మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి తెల్లం సీతమ్మ గ్రామ ప్రజలతో మాట్లాడి వారికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందుతున్నాయా అని స్వయంగా అడిగి తెలు కున్నారు. అలానే వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు

- **ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



భువనగిరి ఏఆర్ గార్డెన్స్ లో భువనగిరి పట్టణం మరియు మండలానికి చెందిన లబ్దిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి,ఆర్డీవో కృష్ణారెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తీ,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్,టీపీసీసీ డెలికేట్ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్,మాజీ మున్సిపల్ చైర్మన్ లు బర్రె జహంగీర్,పోతంశెట్టి వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్,స్థానిక మాజీ కౌన్సిలర్లు, మండలంలోని వివిధ గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# వలిశెట్టి పద్మశ్రీ మృతి బాధాకరం.బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు.దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



రంగారెడ్డి జిల్లా వైద్య శాఖలో పిహెచ్ ఎస్ గా పని చేస్తున్న వలిశెట్టి పద్మశ్రీ మృతి చాలా బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం బడంగ్పేట్ లో పద్మశ్రీ మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన భగవంతుని ప్రార్థించారు. ఆమె మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

# ఘట్కేసర్ ఎన్టీపీసీ అండర్ పాస్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి

- **మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి**



వరంగల్ రహదారిలో మార్గంలో ఘట్కేసర్ ఎన్టీపీసీ అండర్ పాస్ నిర్మాణం అంశంపై జాతీయ రహదారుల రీజనల్ డైరెక్టర్ ని కలిసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు మేడ్చల్ నియోజకవర్గ కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి.ఈ సందర్భంగా ఆయన ప్రాంతంలో రహదారి గుండా అనునిత్యం కళాశాలలు పాటు యాదాద్రి దైవదర్శనం కొరకు వేలాది వాహనాలు ప్రయాణిస్తూ ఉన్న క్రమంలో అనేక ప్రమాదాలకు ఆవాసంగా మారిందని ఈ ప్రాంతంలో అండర్ పాస్ నిర్మాణం కొరకు టెండర్ ప్రక్రియలో గణనీయమైన ఆలస్యం జరుగుతుందని,లక్షలాది ప్రజలకు ఉపయోగకరంగా ఉండే ఈ అండర్ పాస్ ను త్వరితగతిన పూర్తి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.

# వీరమల్లు మూవీ కోసం చాలా కష్టపడ్డాం

## ఎఫ్‌డిసి చైర్మన్‌గా ఎఎం రత్నం పేరు సిఫారసు

## మీడియా సమావేశంలో పవన్ కళ్యాణ్ వెల్లడి

## మూవీని ప్రమోట్చేయడం నాకు తెలియదు



పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్ 'హరి హర వీరమల్లు' మూవీ జులై 24న పాన్‌ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఈసందర్భంగా టీమ్ స్పెషల్ ప్రెస్‌మీట్ నిర్వహించింది. ఇందులో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. పోడియం లేకుండా మాట్లాడటం కష్టంగా ఉందని నవ్వుతూ పవన్ తన స్పీచ్‌ను ప్రారంభించారు. నా జీవితంలో సినిమాపరంగా మీడియాతో మాట్లాడడం ఇదే తొలిసారి. సినిమాను ఎలా ప్రమోట్ చేసుకోవాలో నాకు తెలియదు. దీనికోసం ఇంత కష్టపడ్డాం అని చెప్పడం నాకు మొహమాటంగా ఉంటుంది. నేను ఇండస్ట్రీక్రి వచ్చిన కొత్తలో నా ఫొటోలు కూడా పేపర్లో వేయలేదు. దీంతో పబ్లిసిటీ లేకుండానే నా సినిమాలు రిలీజ్ అయ్యాయి. సినిమా గురించి నాకు ఏం మాట్లాడాలో తెలియదు. . సినిమాను తెరకెక్కించాలంటే ఎన్నో యుద్ధాలు చేయాలి. మన చిత్ర పరిశ్రమని పాన్‌ఇండియా స్థాయికి తీసుకువెళ్లిన వ్యక్తి రత్నం. ఈ సినిమా చాలా ఒడుదొడుకులు ఎదుర్కొంది. నేను పాలిటిక్స్‌కు వెళ్లిపోయిన తర్వాత సినిమాకు -టైం ఇవ్వలేకపోయాను. అయినప్పటికీ నా బెస్ట్ ఇచ్చాను. గతంలో నేను నేర్చుకున్న మార్షల్‌ఆర్ట్స్ ఈ సినిమాకు ఎంతో పనికి వచ్చిందని పవన్ వివరించారు. ఈ సినిమాకు క్లైమాక్స్ ఆయువుపట్టు-. కోహినూర్ వజ్రం చుట్టూ కథ తిరుగుతుంది. క్రిష్ చాలా మంచి కాన్సెప్ట్‌తో ముందుకు వచ్చారు. ఆయనకు మా టీమ్ అందరి తరఫున కృతజ్ఞతలు. ఒక్కోసారి ఇండస్ట్రీ చాలా కఠినంగా ఉంటుంది. రత్నం ఎంతో ముందుచూపు ఉన్న నిర్మాత. ఆయన ఈ సినిమా కోసం ఎంతో నలిగిపోయారు. ఈ సినిమా పూర్తవుతుందా, లేదా? అని అనుకున్నప్పుడు దీనికి కీరవాణి ప్రాణం పోశారు. ఒక్కోసారి డబ్బులు, సక్సెస్ కోసం కాదు ఇండస్ట్రీ బాగుకోరే వ్యక్తుల వెంట నిలవడం ఎంతో ముఖ్యం. అందుకే ప్రత్యర్థులు తిడుతున్నా ఈ మీటింగ్‌కు వచ్చాను. ఫిల్మ్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు ఛైర్మన్‌గా రత్నం పేరును ప్రతిపాదించాను. నాకు సినిమా అన్నం పెట్టింది. సినిమా అంటే నాకు ప్రాణవాయువుతో సమానం అని పవన్ తెలిపారు. మన ప్రభుత్వం చిత్రపరిశ్రమను ఎంతో ఆదరిస్తోంది. అందుకే ఈ సినిమా ప్రచారంలో భాగం కావాలని వచ్చాను. చిరంజీవి కుమారుడైనా, తమ్ముడైనా ఎవరైనా టాలెంట్ లేకపోతే నిలబడలేరు. రేపు నా కుమారుడైనా అంతే. ఇక్కడ ప్రతిభే ముఖ్యం అని పవన్ పేర్కొన్నారు. ఈ సినిమా కోసం తెల్లవారుజామున 2 గంటలకు లేచి కష్టపడేవాడిని. జ్యోతికృష్ణ ఎంతో సత్తా ఉన్న దర్శకుడు. ఈ సినిమా ఫలితం పూర్తిగా ప్రజల చేతిలో ఉంటుంది. మిగతా వారితో పోలిస్తే నేను కొన్ని పనులు చేయలేను. సుస్వాగతం సినిమాలో బస్సు మీద ఎక్కి డ్యాన్స్ చేయమన్నారు. నేను చేయలేక చచ్చిపోయా. యాక్షన్ సీక్వెన్స్ కూడా మార్షల్ ఆర్ట్స్ చేశా కాబట్టి అవగాహన ఉంది. టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్ అని వేరు చేయడం నాకు నచ్చదని పవన్ అన్నారు. ఈ సినిమాలో 20 నిమిషాల ఫైట్ సన్నివేశానికి పవన్‌కల్యాణ్ కొరియోగ్రఫీ చేశారని దర్శకుడు జ్యోతికృష్ణ చెప్పారు. పవన్‌తో నటించే అవకాశం రావడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు- నటి నిధి అగర్వాల్ అన్నారు.

# పెద్ది మూవీ కోసం రామ్ చరణ్ కసరత్తులు



రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'పెద్ది' సినిమా కోసం అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎదురుచూస్తున్నారు. ఇందులో చరణ్ డిఫరెంట్ లుక్‌లో కనిపించనున్నారు. ఇప్పటికే రిలీజైన పోస్టర్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ సినిమా కోసం తాను వర్క్‌వుట్స్ చేస్తున్నట్లు- తెలుపుతూ రామ్ చరణ్ ఓ ఫొటో షేర్ చేశారు. ప్రస్తుతం అది వైరల్ అవుతోంది.జిమ్‌లో వర్క్‌వుట్స్ చేస్తోన్న ఫొటోను షేర్ చేసిన ఆయన ..'పెద్ది కోసం మారుతున్నాను ఇలా.. దృఢమైన సంకల్పం.. గొప్ప ఆనందం' అనే క్యాప్షన్ పెట్టారు. దీంతో ఆయన న్యూలుక్ ఫొటోను అభిమానులు షేర్ చేస్తున్నారు. ఇప్పటికే ఈ 'పెద్ది' గ్లింప్స్‌లోని కొన్ని సన్నివేశాలతోనే పాన్ ఇండియా స్థాయిలో సినిమాపై ప్రత్యేకమైన ఉత్సుకతని రేకెత్తించింది చిత్రబృందం. అందుకు దీటు-గానే బుచ్చిబాబు సినిమాని రూపొందిస్తున్నారు. తాజాగా చెర్రీ లుక్‌తో ఆ అంచనాలు మరింత పెరిగాయి.




# లక్కీ భాస్కర్ అనుకున్న విజయం సాధించలేదు

## - నిర్మాత నాగవంశీ వెల్లడి

విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలో నటించిన 'కింగ్‌డమ్' సినిమా జూలై 31న విడుదల కానుంది. ఈ చిత్రాన్ని గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మించారు. ప్రస్తుతం ప్రమోషన్లలో బిజీగా ఉన్న నిర్మాత నాగవంశీ, తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన గత చిత్రాల ఫ్లాప్‌ల గురించి ఓపెన్ అయ్యారు. నాగ వంశీ మాట్లాడుతూ.. ' 'లక్కీ భాస్కర్' సినిమాకు నేను ఊహించినంత వసూళ్లు రాలేదు. అలాగే 'గుంటూరు కారం'పై వచ్చిన ట్రోలింగ్ నాకు ఇంకా అర్థం కావడం లేదు. కానీ నేను తెలిసి చేసిన తప్పు 'రణరంగం'. శర్వానంద్ లవర్ బాయ్ ఇమేజ్ ఉన్న సమయంలో వయసున్న పాత్ర చేయించడం అంత మంచిదేం కాదు అని బాబాయ్ గారు హెచ్చరించారు. అయినా మేము కొత్తగా ప్రయత్నించాలనుకున్నాం. అది వర్కౌట్ కాలేదు. కానీ అది పూర్తిగా ఫెయిల్ అయింది. బహుశా ఆ పాత్రను రవితేజ వంటి వాళ్లు చేసిన, హిట్ అయ్యేదేమో. అలాగే 'ఆదికేశవ' సినిమా విషయంలో కూడా పెద్ద తప్పు చేశా. రిపేర్ చేయాలని ప్రయత్నించిన కుదర్లేదు. ఈ రెండు సినిమాలు నా కెరీర్‌లో చాలా ఖరీదైన తప్పులుగా మిగిలిపోయాయి' అని ఆయన గుర్తు చేసుకున్నారు. తన తప్పులను నిస్సందేహంగా అంగీకరించి, తద్వారా భవిష్యత్తులో మంచి నిర్ణయాలు తీసుకోవాలన్న ప్రయత్నం చేస్తున్న నాగవంశీ మాటలు ఇప్పుడు ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారాయి. అభిమానులు, సినీ వర్గాలు ఆయన నిజాయతీని మెచ్చుకుంటు-న్నారు.

# కోట మృతి సినీరంగానికి తీరని లోటు

## కుటుంబ సభ్యులను పరామర్శించిన మోహన్ బాబు



ఇటీవల కోట శ్రీనివాసరావు అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఆయన మరణవార్త విని తీవ్ర దిగ్భ్రాం÷-రతికి గురయ్యానని నటు-డు మంచు మోహన్‌బాబు తెలిపారు. తన బ్యానర్‌లో వచ్చిన చాలా సినిమాల్లో కోటతో కలిసి నటించానన్నారు. ఆయన విలన్‌గా, కామెడియన్‌గా ఏ డైలాగ్ అయినా అవలీలగా చెప్పే గొప్ప నటు-డు కోట అని మంచు మోహన్‌బాబు అన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలిగించాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నట్లు- చెప్పారు. అప్పటి, ఇప్పటి హీరోలతో కలిసి పని చేసిన కోట శ్రీనివాసరావు మరణం సినీ పరిశ్రమని విషాదంలో ముంచెత్తింది.ఇక కోట మృతి చెందిన సమయంలో చాలా మంది ప్రముఖులు ఆయన భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. అయితే ఆ రోజు మోహన్ బాబు రాలేదు. ఈ సందర్భంగా సోమవారం కోట కుటుంబాన్ని పరామర్శించారు మంచు మోహన్ బాబు. ఈ సందర్భంగా ఆయన కోటతో తన సన్నిహిత అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కోట శ్రీనివాసరావు మా కుటుంబానికి అత్యంత ఆప్తులు. ఆయన మరణం నాకు వ్యక్తిగతంగా, మా కుటుంబానికి, అలాగే తెలుగు సినీ పరిశ్రమకు తీరనిలోటు- అని మోహన్ బాబు ఎమోషనల్‌గా మాట్లాడారు. ఆయన మరణించిన రోజు తాను హైదరాబాద్‌లో లేకపోవడం బాధాకరమని, ఆ వార్త తనను ఎంతో కలచివేసిందని చెప్పారు. కోట శ్రీనివాసరావు లేని లోటు- తీర్చలేనిది. ఆయన నటన, సంభాషణల శైలి తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని మోహన్ బాబు భావోద్వేగంగా మాట్లాడారు.

# ముచ్చటగా మూడోసారి?



వైవిధ్యమైన కథలతో తెరపై సందడి చేస్తూనే.. నిర్మాతగా కూడా రాణిస్తోంది అందాల తార సమంత. ఇటీవలే ఈమె నిర్మాణ సంస్థలో రూపొందిన 'శుభమ్' మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడామె తన సొంత నిర్మాణంలో రూపొందుతున్న ఓ ప్రాజెక్టులో నటించనున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రాన్ని నందిని రెడ్డి తెరకెక్కించనున్నట్లు సమాచారం. "ప్రస్తుతం ఓటీటీ కథలతో తీరిక లేకుండా గడుపుతోన్న సమంత.. తన రాబోయే ప్రాజెక్టు కోసం సన్నాహాలు మొదలు పెట్టింది. దీని కోసం ఇప్పటికే దర్శకురాలు నందినితో చర్చలు చేస్తోంది. ఈ ప్రాజెక్టును స్వయంగా ఆమె నిర్మించాలని అనుకుంటోంది. అన్నీ అనుకున్నట్లుగా జరిగితే త్వరలో పూర్తి వివరాల్ని అధికారికంగా వెల్లడించనున్నార"ని సమంత సన్నిహిత వర్గాలు తెలిపాయి. ఇప్పటికే నందిని, సమంత కలయికలో 'జబర్‌దస్త్', 'ఓ బేబీ' సినిమాలు వచ్చిన సంగతి తెలిసిందే. మరి ముచ్చటగా మూడోసారి వస్తోన్న ఈ కాంబినేషన్ తెరపై ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో తెలియాలంటే కొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

# మరో తెలుగు చిత్రంలో ఉపేంద్ర?



తాను దర్శకత్వం వహించిన అనువాద చిత్రాలతోనే తెలుగు ప్రేక్షకులకు చేరువయ్యారు ఉపేంద్ర. ఆ తర్వాత నేరుగా తెలుగు సినిమాల్లో నటించి అలరించారు. 'కన్యాదానం', 'ఒకే మాట' మొదలుకొని 'సన్నాఫ్ సత్యమూర్తి', 'గని' లాంటి పలు చిత్రాల్లో నటించారు. ప్రస్తుతం రామ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'ఆంధ్ర కింగ్ తాలూకా' సినిమాలో ఓ కీలక పాత్రని పోషిస్తున్నారు. దీంతోపాటు ఆయన, మరో తెలుగు కథకి పచ్చజెండా ఊపినట్టు సమాచారం. 'పేపర్ బాయ్' ఫేమ్ జయశంకర్... ఇటీవల ఉపేంద్రని కలిసి కథని వినిపించినట్టు తెలిసింది. పాన్ ఇండియా స్థాయిలో రూపొందనున్న ఈ కథకి ఉపేంద్ర ఆమోదం కూడా లభించినట్టు తెలిసింది. రూ.100 కోట్ల అంచనా వ్యయంతో ఈ చిత్రాన్ని రూపొందించేందుకు సన్నాహాలు జరుగుతున్నట్టు సమాచారం.

# 'వార్2' వర్సెస్ 'కూలీ'.. శ్రుతిహాసన్ ఏమన్నారంటే!





ప్రస్తుతం సినీప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాలు 'వార్ 2' , 'కూలీ'. రెండు సినిమాలు అగ్ర హీరోలవే కావడం, రెండూ ఒకేరోజు విడుదల కానుండడంతో అందరి దృష్టి వీటిపై పడింది. దీంతో ఇండస్ట్రీలో ఆరోజు వార్ తప్పదా అని చర్చ జరుగుతోంది. తాజాగా ఈ విషయంపై నటి శ్రుతి హాసన్ మాట్లాడారు. తన కెరీర్‌లో ఇలా చాలాసార్లు జరిగిందన్నారు."ఇలాంటి వార్‌లు బాక్సాఫీస్ వద్ద సహజమే. నేను నటించిన సినిమాలు ఇతర స్టార్ హీరోల సినిమాలతో పాటు ఎన్నోసార్లు విడుదలయ్యాయి. కొన్ని చిత్రాలు అనుకున్న సమయానికే విడుదలవ్వాలి. గతంలో నేను నటించిన 'సలార్' బాలీవుడ్ స్టార్ హీరో షారుక్ 'డంకీ'తోపాటు విడుదలైంది. దేని ప్రత్యేకత దానికి ఉంటుంది. ఈ విషయంలో నటీనటులు ఏం చేయలేరు. చిత్ర నిర్మాతలే ఒక సినిమాకు మరో దానికి మధ్య సమయం ఉండేలా చూసుకోవాలి. కూలీ, వార్ 2 రెండింటి కోసం ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. ఈ రెండింటినీ చూసేందుకు వారికి సమయం ఇవ్వాలి కదా. లోకేశ్ సినిమాల్లో అన్నిరకాల భావోద్వేగాలు ఉంటాయి. 'కూలీ'ని కూడా అదేస్థాయిలో తెరకెక్కించారు. కాకపోతే ఇది భిన్నమైన కథాంశంతో భారీగా రూపొందింది" అని అన్నారు. రజనీకాంత్ ప్రధాన పాత్రలో నటిస్తోన్న 'కూలీ'లో శ్రుతిహాసన్, నాగార్జున, ఉపేంద్ర, ఆమిర్ ఖాన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఐటమ్‌సాంగ్‌లో పూజా హెగ్డే ఆడి పాడింది. తమిళ, తెలుగు, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది. ఇక వార్ 2 కూడా భారీస్థాయిలో తెరకెక్కింది. టాలీవుడ్ అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్, బాలీవుడ్ హీరో హృతిక్ రోషన్‌లు ఇందులో నటించారు. ఈ చిత్రం కూడా ఆగస్ట్ 14న పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల ముందుకురానుంది.